# డబ్బులకు టికెట్లు అమ్ముకునే సంస్కృతి తెలుగుదేశం పార్టీది కాదు

: రాష్ట్ర మంత్రి టీజీ భరత్..
కర్నూల్ హాస్పిటల్ నవంబర్ 5
ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీకి కానీ టీజీ కుటుంబానికి కానీ డబ్బులకు టికెట్లు అమ్ముకోవాల్సిన అవసరం లేదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కార్పొరేటర్ ఎన్నికల్లో పార్టీకి డిపాజిట్లు ఇస్తేనే టికెట్లు ఇస్తారన్న పుకార్లపై ఆయన ఘాటుగా స్పందించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఎవ్వరూ నమ్మొద్దని ఆయన తెలిపారు. వార్డుల్లో సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల్లో నమ్మకం పొందిన వారికే టికెట్లు కేటాయిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇదే విషయాన్ని ఇప్పటికే నాలుగైదు సార్లు సమావేశాల్లో నాయకులు, కార్యకర్తలకు స్పష్టంగా అర్థమయ్యేలా చెప్పినట్లు తెలిపారు. కార్పొరేటర్ టికెట్ ఇచ్చే ముందు సర్వేలు చేయించి అందులో మొదటి స్థానంలో ఉన్న వారికే టికెట్ కేటాయింపు జరుగుతుందన్నారు. కార్పొరేటర్‌గా పోటీ చేసేందుకు అర్హత డబ్బు ఎంత మాత్రం కాదని, ప్రజల మనసు గెలిచిన వారికే టికెట్లు ఇస్తామని, ఇందులో ఎలాంటి మార్పు ఉండదన్నారు. నాయకులు, కార్యకర్తల్లో గందరగోళం సృష్టించేందుకు పనికట్టుకొని ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తుంటారని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు మాటలు నమ్మొద్దని పార్టీ నాయకులు, కార్యకర్తలకు మంత్రి టీజీ భరత్ చెప్పారు. నాయకులందరూ ప్రజల సమస్యలు, వార్డులో అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

# శ్రీగిరిలో వైభవంగా.. జ్వాలాతోరణం..!

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు5, ప్రభాతవార్త**



అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రంమైన శ్రీశైలక్షేత్రంలో సాయంత్రం ఆలయం ముందుగల గంగాధర మండపం వద్ద జ్వాలాతోరణం నిర్వహించడం జరిగింది. ఈ జ్వాలా తోరణం కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు దంపతులు, అదికారులు, అర్చకస్వాములు, సభ్యులు, భక్తులు, స్థానికులు పాలో్గన్నారు. గంగాధర మండపం వద్ద జ్వాలాతోరణోత్సవానికి ఆయా ఏర్పాట్లు చేయబడ్డాయి. ఈ స్తంభంపై వేలాడే విధంగా నేతితో తడిపిన నూలు వత్తులను ఏర్పాటు చేసి నెయ్యిని పోసి జ్వాలా తోరణాన్ని వెలిగించడం జరిగింది. పురాణపరంగా త్రిపురాసురులను సంహరించిన తరువాత పరమేశుని దృష్టిదోషపరిహారం కోసం, ఇంకా విజయుడైన అతని గౌరరవార్ధం పార్వతీదేవి మొదటగా ఈజ్వాలాతోరణోత్సవాన్ని జరిపించిందనీ, అప్పటి నుండి ఇది ఆచారమైందని చెప్పబడుతోంది. అందుకే ఆలయంలో ఈ జ్వాలా తోరణోత్సవాన్ని జరపడం సంప్రదా యమైంది. కాగా తోరణంలో కాలిన నూలువత్తుల నుండి వచ్చిన భస్మాన్ని భక్తులు నుదుట దరించడం ఎంతో విశేషంగా భావిస్తారు. ఈ విధంగా ధరించడం వలన ఆరోగ్యం, ఆయుష్షు, ఐశ్వర్యం లబిస్తుందని విశ్వాసం.



# ప్రకృతి వ్యవసాయం ద్వారా.. అనేక లాభాలు..!

- రైతులు రెండు మూడు రకాల పంటలను సాగు చేయాలి
- పాడి పశువుల పెంపకంతో రైతు బలపడాలి
- రైతులకు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ సిరి






**కర్నూలు, నవంబర్ 5, ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని, రైతులు ఈ విధానాన్ని అవలంబించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. బుధవారం కల్లూరు మండలంలోని పెద్దటేకూరు, తడకనపల్లె గ్రామాలలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని పంటల సాగు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతి పద్ధతుల్లో సాగు చేయడం వల్ల వ్యవసాయ ఖర్చులు తగ్గి నేల సారవంతం అవుతుందని పేర్కొన్నారు. అధిక మోతాదులో పురుగుమందులు వాడటం ఆరోగ్యపరంగా, పర్యావరణపరంగా దుష్ప్రభావాలను కలిగిస్తుందని, వాటి వినియోగాన్ని తగ్గించాలని రైతులకు సూచించారు. నీరు అందుబాటులో ఉన్న పొలాల్లో కాయగూరలు వంటి తక్కువ పెట్టుబడి పంటలను సాగు చేస్తే మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారుల వివరాల ప్రకారం, కల్లూరు మండలంలో 16,934 మంది రైతులు మొత్తం 42,033 ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. వీరిలో ప్రధానంగా పత్తి, ఉల్లి పంటలు అధికంగా సాగు చేస్తున్నారని అధికారులు వివరించారు. పెద్దటేకూరు గ్రామానికి చెందిన రైతు కోటయ్య పొలాన్ని సందర్శించిన కలెక్టర్, శనగ పంట పరిస్థితులను పరిశీలించారు. రైతు కోటయ్య మాట్లాడుతూ, 2.5 ఎకరాల్లో పంట సాగు చేస్తూ ఎకరానికి రూ.15 నుండి 20 వేల వరకు ఖర్చవుతుందని, వాతావరణం అనుకూలిస్తే ఎకరానికి 6–8 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని వివరించారు. అనంతరం మొక్కజొన్న సాగు చేస్తున్న రైతు దస్తగిరి పొలాన్ని కూడా కలెక్టర్ సందర్శించారు. ఒకే పంటపై ఆధారపడకుండా రెండు మూడు రకాల పంటలను సాగు చేస్తే ఒక పంట విఫలమైనా మరో పంట ద్వారా ఆదాయం వస్తుందని కలెక్టర్ సూచించారు. తడకనపల్లెలో పశువుల హాస్టల్‌ను పరిశీలించిన కలెక్టర్ తదుపరి తడకనపల్లె గ్రామంలోని పశువుల హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అక్కడ 40 గేదలు ఉన్నాయని, రోజుకు సుమారు 500 లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయని, వాటితో 100 కిలోల పాల కోవా తయారు చేస్తున్నారని అధికారులు వివరించారు. ఈ పశువుల హాస్టల్ జిల్లాలో మోడల్‌గా నిలుస్తుందని పేర్కొంటూ, రైతులు వ్యవసాయంతోపాటు పాడి పశువుల పెంపకం ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిని బలపరచుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, కల్లూరు తహశీల్దార్ ఆంజనే యులు, సర్పంచ్ సహేరబి తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు



**శ్రీశైలం ప్రాజెక్టు నవంబర్ 5, ప్రభాతవార్త:** కార్తిక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం ఏర్పాట్లను నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ శరన్ స్వయంగా హాజరై భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. శ్రీశైలంలో గంగాధర మండపం వద్ద జరుగుచున్న జ్వాలాతోరణం కార్యక్రమానికి భక్తుల భద్రత, బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గుడి పరిసర ప్రాంతాలు, గంగాధర మండపం, క్యూలైన్లు, నంది మండపం తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ జ్వాలాతోరణం కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని ముఖ్యమైన కూడళ్ల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. భక్తులు పోలీసు వారి హెచ్చరికలను సూచనలను పాటించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ పరిశీలనలో నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు ఆత్మకూరు డిఎస్పి రామాంజనేయ తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ రికవరీ మేళా..!

: రూ.1.20 కోట్ల విలువైన మొబైల్స్ పంపిణీ





**కర్నూలు, నవంబర్ 5, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా సైబర్ ల్యాబ్ పోలీసులు రికవరీ చేసిన 669 మొబైల్ ఫోన్లు (విలువ రూ.1 కోటి 20 లక్షలు) ను బాధితులకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ అందజేశారు. బుధవారం కర్నూలు పోలీసు కార్యాలయంలోని పేరెడ్ మైదానంలో నిర్వహించిన ˇ3వ మొబైల్ రికవరీ మేళా”లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ అనేది ప్రతి వ్యక్తి జీవితంలో విడదీయరాని భాగమైందని, చదువు, బ్యాంకింగ్, వ్యాపార లావాదేవీలు, వ్యక్తిగత సమాచార భద్రత వంటి అనేక అంశాలు దానిపై ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు. మొబైల్స్ పోగొట్టుకోవడం వల్ల వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, కర్నూలు పోలీసులు ఉచితంగా మొబైల్ రికవరీ సేవలను అందిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణ తదితర ప్రాంతాల నుండి మొబైల్స్‌ను రికవరీ చేసిన పోలీసులను ఎస్పీ అభినందించారు. అత్యధిక మొబైల్స్ రికవరీ చేసిన కర్నూలు ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన శేఖర్ బాబు (96 మొబైల్స్), ఆదోని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన నాగరాజు (30 మొబైల్స్), ఈస్వీ పోలీస్ స్టేషన్‌కు చెందిన రామచంద్ర (16 మొబైల్స్) లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, సిఐలు తేజమూర్తి, కేశవరెడ్డి, నాగరాజా రావు, శివశంకర్, సైబర్ ల్యాబ్ సిఐ వేణుగోపాల్, సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీమ్ పోలీసులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

**క్రిష్ణగిరి ,నవంబర్ 5 ,ప్రభాతవార్త :**



మండల పరిధిలోని ఎరుకల చెరువు గ్రామానికి చెందిన కురువ వెంకట్ రాముడు అనే వ్యక్తి అప్పుల బాధ తాల లేక ఆత్మహత్య చేసుకుని మరణించినాడు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఈ నెల మూడో తారీకు ఇంట్లో ఎవరు లేని సమయాన పేడ రంగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినాడు వ్యవసాయం పెట్టుబడుల గాను సుమారు 6 లక్షల మేర అప్పులు చేసినాడు ఈ సంవత్సరం ప్రకృతి వైపరీత్యాల వలన పెట్టుబడి కూడా చేతికి రాలేదు దీంతో మన స్థాప చెంది అప్పులు తీరే మార్గం కనిపించక పేడ రంగు తాగి ఆత్మహత్యకు పాల్పడినాడు ఇంట్లో వాంతులు చేసుకుంటూ గమనించి చికిత్స నిమిత్తం క్రిష్ణగిరి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకుని వెళ్లారు అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం కర్నూలు జనరల్ హాస్పిటల్ కి తరలించారు అక్కడ కోలుకోలేక మంగళవారం రాత్రి చనిపోయినాడు కుమారుడు వీరాంజనేయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణమూర్తి తెలిపారు

# జిల్లాలో వన్ స్టాప్ సెంటర్‌కు.. శంకుస్థాపన

**నంద్యాల, నవంబరు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఆవరణంలో రూ.60 లక్షలతో నిర్మించనున్న వన్ స్టాప్ సెంటర్ భవనానికి రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా భూమి పూజ చేశారు. ఈ సంధర్బంగా మంత్రి మాట్లాడుతు ప్రభుత్వ వన్ స్టాప్ సెంటర్ పథకం కింద దేశ వ్యాప్తంగా మహిళల రక్షణ, సహాయం, పునరావాసం కోసం సెంటర్లనుఏర్పాటు చేస్తోందని ప్రస్తుతం నంద్యాల జిల్లా కూడా ఆ జాబితాలో చేరడం గర్వకారణమన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతు నంద్యాల వన్ స్టాప్ సెంటర్ నిర్మానానికి రూ.60లక్షలు ననిధులు కేటాయించగా నిర్మాణ భాధ్యతను ఏపిఎంఎస్ఐడిసి ఏజెన్సీకి అప్పగించామన్నారు. ఈ సెంటర్ ద్వారా భాదిత మహిళలు మరియు బాలికలకు



ఆరోగ్య సేవలు, న్యాయ సలహాలు, చట్టపరమైన సహాయం, మానసిక కౌన్సిలింగ్, తాత్కాలిక వసతి వంటి ఐదు రకాల సమగ్ర సేవలను ఒకే చోట అంధించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వన్ స్టాప్ లక్ష్యం మహిళలపై జరిగే హింసా సంఘటనలలో భాధితులకు తక్షణ సహాయం అంధించడం, వారికి మానసిక ధైర్యం, చట్టపరమైన రక్షణ, అవసరమైన వైద్య సహాయం అంధించడమేనని కలెకట్ర్ వివరించారు. అలాగే అత్యవసర సేవల నిమిత్త ఉపయోగించే వాహానాన్కిఇ మంత్రి, కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు,. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ అధికారి లీలావతి, జిల్లా అధికారులు, మహిళా సంక్షేమ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ శ్రీ జోగులాంబ అమ్మవార్లను దర్శించుకున్న ఎంపీ బస్తిపాటి



**కర్నూలు నవంబర్ 05 ప్రభాతవార్త ప్రతినిధి:** కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు దంపతులు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరులోని శ్రీ జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అధికారులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.. ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఎంపీ దంపతులకు అర్చకులు వేదాశీర్వచనం చేసి, స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# లక్షదీపోత్సవంతో.. మురిసిన శ్రీశైలం..!

: దీపాకాంతులతో – పుష్కరిణిహారతి
**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు5, ప్రభాతవార్త :**



శ్రీశైల గిరులు లక్షదీపోత్సవంతో మురిసాయి. దీపాకాంతులతో –పుష కరిణి హారతితో పులకించింది. కార్తిక పౌర్ణమి సందర్బంగా బుదువారంనాడు పుష్కరిణి వద్ద దేవస్థానం లక్షదీపోత్సవం మరియు పుష్కరిణిహారతి నిర్వహించింది. లోక కల్యాణం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

**లక్షదీపోత్సవం:** ఈ దీపోత్సవ కార్యక్రమంలో పుష్కరిణీ ప్రాంగణమంతా కూడా దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

**పుష్కరిణి హారతి(దశవిధ–హారతులు):** బుదువారం నాడు సాయంత్రం గం.6.30ల నుండి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లకు మరియు పుష్కరిణీకి దశవిధ హారతులు శాస్త్రోక్తంగా ఇవ్వబడ్డాయి. కాగా ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్కరిణి వద్దకు వేంచేబు చేయించి విశేషంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. ఈ కార్యక్రమంలో శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం. శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లకు, పుష్కరిణికి దశవిధ హారతులను ఇవ్వడం జరిగింది. అనంతరం ఓంకారహారతి, నాగహారతి, త్రిశూలహారతి, నందిహారతి, సింహహారతి, సూర్యహారతి, చంద్రహారతి, కుంభహారతి, నక్షత్రహారతి, కర్పూరహారతులు సమర్పించబడ్డాయి.

**దశహారతులు – దర్శనఫలం:**

**–ఓంకారహారతి:** పరబ్రహ్మ స్వరూపమైన బీజాక్షరమే ఓంకారం. ఈ ఓంకారహారతిని దర్శించడం వలన కష్టాలన్నీ నివారించబడుతాయి. సకల శుభాలు కలుగుతాయి.

**–నాగహారతి:** ఈనాగహారతిని దర్శించడం వలన సర్ప దోషాలు తోలగిపోతాయి. సంతానం కలుగుతుంది.

**–త్రిశూలహారతి:** ఈ త్రిశూలహారతిని దర్శించడం వలన అపమృత్యువు అంటే అకాలమరణం తొలగిపోతుంది. గ్రహదోషాలు నివారించబడుతాయి.

**–నందిహారతి:** ఈ నందిహారతిని దర్శించడం వలన



భయం, దు:ఖము ఉండవు. అనందం, ఉత్సాహం, లబిస్తాయి.

**–సింహహారతి:** ఈ సింహహారతిని దర్శించడం వలన శత్రుబాధలుతొలగుతాయి. మనో ధైర్యం కలుగుతుంది.

**–సూర్యహారతి:** ఈ సూర్యహారతిని దర్శించడం వలన ఆరోగ్యం చేకూరుతుంది. దీర్ఘాయుష్షు లబిస్తుంది.

**–చంద్రహారతి:** ఈ చంద్రహారతి దర్శించడం వలన మనశుద్ధి కలిగి, ఈర్శ్య, అసూయ ద్వేషాలు తొలగిపోతాయి. మానసిక ప్రశాంతత లబిస్తుంది.

**–కుంభహారతి:** ఈ కుంభహారతిని దర్శించడం వలన కోరుకున్న కోరికలు నెరవేరుతాయి. సంపదల కలుగుతాయి.

**–నక్షత్రహారతి:** ఈ నక్షత్రహారతిని దర్శించడం వలన జాతక దోషాలు తొలగిపోతాయి, చేపట్టిన పనులలో విజయం లబిస్తుంది.

**–కర్పూరహారతి:** ఈ కర్పూరహారతిని దర్శించడం వలన పాపాలన్నీ తొలగిపోతాయి. యజ్ఞఫలంతో పాటు అష్ట ఐశ్వర్యాలు సిద్దిస్తాయి.







# ప్రమాదం అంచున.. ఆర్టీసి బస్టాండులో ప్రయాణికులు

– బస్టాండు అంత చిత్తడిచిత్తడి



**నందికొట్కూరు, నవంబరు 5, ప్రభాతవార్త:**



నిత్యం కిటకిటలాడే ఆర్టీసి బస్టాండు పై కప్పులు ఎప్పుడు కూలుతుందో తెలియక ప్రమాదం అంచున ప్రయాణికులు ఆంధోళన చెందుతున్నారు. బస్టాండులోని పైకప్పును ఇటీవలే తూతూ మంత్రంగా మరమత్తులు చేసి కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నారు. కొద్ది పాటి వర్షానికే పై కప్పు పెచ్చులు ఊడి కింద పడుతున్నాయి. అంతేకాక బస్టాండు ఆవరణం అంత ఊడిన పెచ్చుల స్థానంలో నీరు (పొటుకు) కారుతుండడంతో ప్రయాణికులు కూర్చోనేందుకు స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాయంకాలం అయిందంటే కళాశాలల, పాఠశాల నుండి వందలాది మంది విద్యార్థులు తమ గ్రామాలకు వెళ్ళేందుకు బస్టాండుకు చేరుకుంటారు. నిలిచేందుకు కూడ స్థలం ఉండని పరిస్థితి. బస్టాండు పై పెచ్చులు(కప్పు) ఎప్పుడు కూలి పడతాయోనని వారు ఆంధోళనతో బస్టాండులో గమ్యస్థానాలకు వెళ్ళేందుకు ప్రయాణికులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పై నుంచి వర్షం నీరు లీక్‌తో బస్టాండు అంత చిత్తడి చిత్తడిగా మారుతుంది. అందులోనే నిలుచొని బస్సుల కోసం వేచి చూస్తుంటారు. అసలే వర్షాలు అధికంగా కురిస్తున్నాయి. పై కప్పు కూలితే ఎలాంటి ప్రమాదం జరుగుతుందో చెప్పలేని పరిస్థితి. కావున ఉన్నతాధికారులు వెంటనే స్పంధించి బస్టాండులో ఎలాంటి సంఘటన జరగక ముందే తగిన చర్యలు తీసుకొని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ప్రయాణికులు, వామపక్షాలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.

# యువతలోని ప్రతిభను ప్రదర్శించడానికి చక్కని అవకాశం

- యువత ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల,నవంబరు 5,ప్రభాతవార్త:** ప్రతిభను వెలికితీయయడానికి యువజనోత్సవాలు ఒక సువర్ణావకాశమని, యువత తాము నైపుణ్యం కలిగిన రంగాల్లో ప్రతిభను ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పిలుపు నిచ్చారు. బుధవారం నంద్యాల రామకృష్ణ డిగ్రీ పిజి కళాశాల ఆడిటోరియంలో జిల్లా యువజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా యువజనోత్సవాల ప్రారంభ కార్యక్రమాలో కలెక్టర్, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి, సెట్కూరు సీఈఓ డా.కె,వేణుగోపాల్, కళాశాల చైర్మన్ జి.రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ ప్రగతి, టిడిపి నాయకుడు ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని యువతలోని సృజనాత్మకత, ప్రతిభ,నాయకత్వ లక్షణాలను వెలికి తీయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం యువజనోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తోందని తెలిపారు..వ్యాసరచన, వాక్చాతుర్యం, పెయింటింగ్ ,నృత్యం, గానం జానపద కళలలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. యువతకు వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్తాయికి ఎదగాలని ఇదే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశ్యమని అన్నారు. విద్యార్థి దశలో ఎదురయ్యే గెలుపు ఓటములను సమానంగా స్వీకరించడం ద్వారా జీవితంలో విజయపథంలో ముందుకు సాగవచ్చన్నారు. జిల్లాలో ఎక్కువ మంది వ్యవసాయ ఆధారిత కుటుంబాల నుంచే ఉన న్నందున విద్యార్థులు తమ నైపుణ్యాలను సమాజానికి ఉపయోగపడడే విధంగా మలుచుకోవాలని తెలిపారు. ప్రతి కుటుంబ నుండి కనీసం ఒకరైన పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పమని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎంపి బైరెడ్డి శబరి మాట్లాడుతు దేశ అభివృద్ధిలో యువత ప్రధాన పాత్ర పోషించాల్సి న అవసరం ఉందన్నారు. యువత సాంప్రదాయ విలువలను కాపాడుకుంటూ ఆధునికతను అంగీకరించాలన్నారు. మహిళా క్రికెట్ జట్టు ఇటీవల వరల్డ్ కప్ గెలిచి దేశ గౌరవాన్ని నిలబెట్టారని, యువత వారిని ఆదర్శంగా తీసుకొని తమ తమ రంగాల్లో ప్రతిభను చూపాలని ఎంపి పిలుపు నిచ్చారు. పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

## వ్యాసరచన పోటీలో జిల్లాలో ప్రథమ స్థానంలో భాష్యం విద్యార్థులు



**ఎమ్మిగనూరు, నవంబర్ 6, ప్రభాతవార్త :** జిల్లా స్థాయిలో వ్యాసరచన పోటీలో ఎమ్మిగనూరు భాష్యం విద్యార్థులు ప్రధమస్థానం సంపాదించారని జెడ్ఈవో మాచాని కవిత తెలిపారు. బుధువారం పాఠశాల నందు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పట్టణ సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ మధుసూదన్ రెడ్డిలు పాల్గొన్నారు పోలీస్ శాఖ వారు "మహిళలు మరియు పిల్లలపై లైంగిక దుర్వినియోగం నుండి రక్షించుకోవడంలో విద్యార్థుల పాత్ర" అనే అంశంపై పోలీస్ శాఖ వారు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ఎమ్మిగనూరు భాష్యం 9వ తరగతి చదువుతున్న ఆనియ మెహక్ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభా కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ మధుసూదన్ రెడ్డిలు సర్టిఫికెట్ను అందచేస్తూ,వారిని అభినందించారు. అదేవిధంగా సిఐ వి.శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ చాలా ముఖ్యమని నేటి బాలులే రేపటి పౌరులని అన్నారు. అదేవిధంగా భాష్యం జెడ్ఈవో మాచాని కవిత మాట్లాడుతూ పిల్లలకు ఇలాంటి వ్యాసరచన పోటీలు పెట్టి విద్యార్థులను అభినందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపల్ నాగరాజ్, హెచ్ఎం అనురాధ, వైస్ ప్రిన్సిపల్ ఖాసిం, ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు



**చాగలమర్రి, నవంబరు 5,ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల్లో కార్తీక పౌర్ణమి పురష్కరించుకొని శివాలయాలు భక్తులతో బుధవారం కిట కిటలాడాయి. చాగలమర్రి పట్టణంలోని శ్రీభీమలింగేశ్వర, రామలింగేశ్వర ఆలయాల్లో ఉదయం నుండే భక్తులు బారీ సంఖ్యలో ఆలయాలకుచేరుకొని కార్తీక దీపాలు వెలిగించి శివలింగానికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని మూడురాళ్ళపల్లె, చింతలచెరువు సమీపంలో ఉన్న బైరవగుండాదల వద్ద శివపార్వతుల కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి జ్యోతి వెలుగులను తెలుగుగంగ ప్రధాన కాల్వ బైరవగుండాలోల వదిలారు. శివక్షేత్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పీ ప్రమోద్ అదేశాల మేరకు సిఐ మురళీధర్రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా ముగిసిన టీటీడీ ధార్మిక సప్తాహం



**కర్నూలు విద్య, నవంబరు 5, ప్రభాతవార్త:** నగరంలోని మాధవినగర్ నందు కొలువైన శ్రీశివరామాలయం నందు గత ఏడు రోజుల నుండి జరుగుతున్న ధారి ్మక సప్తాహం బుధవారం సాయంత్రం అత్యంత వేడుకగా ముగిసింది. తిరుమల తిరుపతి దేవస్థానంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ అధ ్వర్యంలో ఏడురోజుల పాటు విశిష్ట పండితులచే ధార్మిక ప్రవచనాలు స్థానిక శ్రీరంగధామం పారాయణ బృందం అధ్యక్షులు బిలకంటి మురళి ఆధ్వర్యంలో విష ్ణుసహస్రనామ పారాయణం, హనుమాన్ చాలిసా, భజనలు, శ్రవణానందకరంగా సాగింది. బుధవారం కార్తీక పౌర్ణమి విశిష్టతపై జి బలరామాచార్య ప్రవచించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డా.మల్లు వెంకటరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు అత్తలూరు రాఘవేంద్ర కుమార్, కార్యదర్శి ఈవటూరి కోటేశ్వర్రావు, కోశాధికారి ఇస్కాల రాజశేఖర్, కమిటీ సభ్యులు, పారాయణ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## గృహనిర్మాణాలకు ధరఖాస్తు చేసుకోండి

**చాగలమర్రి, నవంబరు 5, ప్రభాతవార్త:** మండలంలోని గృహాలు లేని లబ్దిదారులు సొంత స్థలం ఉండి గృహా నిర్మాణాల కొరకు ఈనెల 30 లోపు ధరఖాస్తు చేసుకోవాలని మండల హౌసింగ్ ఏఈ నవీన్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ధరకాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం ఈనెల 30 వరకు గడువు పెంచడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి అవాస్యోజన, అవాస్ ఫేస్ 2020-25 కింద లబ్దిదారులు గృహా నిర్మాణాలకు ధరఖాస్తు చేసుకోవాలని వీటికి ప్రభుత్వం ఒక్కో గృహా నిర్మాణానికి రూ.1.59 లక్షలు మంజూరు చేస్తుందన్నారు. గహం అవసరమైన వారు అదార్కార్డు, రేషన్కార్డు, బ్యాంకు అకౌంట్, ఉపాధి హామి జాబ్కార్డు, పొజిషన్సర్టిఫికెట్ ఈనెల 30 లోపు సంబంధిత సచివాలయాలోల ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు అందజేయాలన్నారు.

## ప్రభుత్వానికి నివేదికలు పంపి చర్యలు తీసుకుంటాం

- ఏసీబీ డిఎస్పీ సోమన్న




**ఆళ్లగడ్డ, నవంబరు 5,ప్రభాతవార్త:** మాకు వచ్చిన సమాచారం మేరకు ఆళ్లగడ్డలోని సబ్ రిజిష్ట్రర్ కార్యాలయాని ్న అకస్మిక తనిఖీచేయడం జరిగిందని జిల్లా ఏసీబీ డిఎస్పీ సోమన్న తెలిపారు. బుధవారం సోదాలు అనంతరం మాట్లాడుతూ సబ్ రిజిష్ట్రర్ కార్యాలయ అధికారులపై వచ్చిన అవినీతి ఆరోపణల అధారంగా తనిఖీలు చేయడానికి తాము ఇక్కడికి రావడం జరిగిందన్నారు. తమ సోదాల్లో సబ్రిజి ష్ట్రర్, స్టాంపుల విక్రయ సిబ ్బంది, అటెండర్ల వద్ద అఫీస్ రికార్డుల ప్రకారం ఉండాల్సి న మొత్తం కన్నా అధికమొత్తం లభించడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి నివేదిక పంపిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## కొలిమిగుండ్ల శివాలయంలో కార్తీకశోభ



**కొలిమిగుండ్ల, నవంబరు 5,ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని లలితా సుందర్వేసి దేవాలయంలో తెల్లవారు జాము నుండి కార్తీక పౌర్ణమి సందర ్భంగా మహిళలు, పరుషులు శివనామస్మరణతో ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామివారి విగ్రహాలను గ్రామోత ్సవం నిర్వహించారు. అనంతరం గ్రామపెద్దలు కొలిమిగుండ్ల సిఐ రమేష్బాబు జ్వాలాతోరణం వెలిగించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మేకల సూర్యనారాయణరెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, నాగేశ్వర్రెడ్డి, టివి రాముడు, బి వెంకటేశ్వర్రెడ్డి, పండితులు అలూరి రఘుప్రసాద్, అలూరి నరసింహయ్య పండితుల ఆద ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో చుట్టుపక్కల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండలంలో పూర్తికాని సిటిజెన్ ఈకేవైసి సర్వే

- 18 సచివాలయాల కార్యదర్శులు,సిబ్బందికి షోకాజ్ నోటీసులు..

**వెల్దుర్తి, నవంబర్ 5, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేట్టిన సిటిజన్ ఈకేవైసి సర్వేలో అతి తక్కువ కనపరచిన గ్రామపంచాయతీ కార్యదర్శులు,సచివాలయాల సిబ్బందికి కర్నూలు జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు షోకాజ్ నోటీసులు ఇస్తున్నామని ఎంపిడిఓ సుహాసినమ్మ బుధవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ వెల్దుర్తి మండలం మొత్తంగా తక్కువ పనితీరు కనపరిచిం దన్నారు. తాను పలుమార్లు సర్వే వందశాతం పూర్తిచేయాలని నిర్లక్ష్యం వీడాలని హెచ్చరించిన వారి పనితీరు మారలేదన్నారు.దీంతో ఈ నోటీసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. వెల్దుర్తి మండలంలోని 18 సచివాలయాల్లో 5882 ఈకేవైసి చేయాల్సి ఉండగా వాటిలో సచివాలయాల పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది 533 పూర్తిచేశారు.ఇంకా 5349 ఈకేవైసి బ్యాలెన్స్గా ఉన్నాయన్నారు.

## అంతర పంటలపై రైతులకు అవగాహన



**వెల్దుర్తి, నవంబర్ 5, ప్రభాతవార్త :** మండలంలోని బింగిదొడ్డి గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజామాన్య సంస్థ(ఆత్మ) వారిఆధ్వర్యంలో మండల వ్యవసాయాధికారి(ఏఓ) అక్బర్బాష అధ్యక్షతన రైతులకు అవగాహనసదస్సు ఏర్పాటు చేశారు. కర్నూలు ఆత్మ పిడి శ్రీలత,పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్కుమార్, కర్నూలు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్.వైఎస్.సతీష్,కర్నూలు ఏడిఏలు యస్.వెంకటేశ్వర్లు,వెంకటరంగారెడ్డి,గ్రామసర్పంచ్ శ్రీమతి వెంకటేశ్వరమ్మ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. గ్రామంలోని రైతుసేవాకేంద్రంలో ఆత్మ పిడి శ్రీలత మాట్లాడుతూ ప్రత్తిపంటలో కంది, పెసర, మినుములు అంతరపంటలు సాగుచేసి రైతులు అధిక లాభాలు పొందవచ్చన్నారు. అతిథులు మాట్లాడుతూ యూరియా ఎరువులకు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను పైపాటుగా పంటలకు పిచికారి చేయాలన్నారు.మదార్పురం గ్రామంలోని ఏపిసిఎన్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన బయో ఇన్పుట్ రిసోర్స్ సెంటర్ను వారు పరిశీలించారు.కపాస్ కిసాన్యాప్ నిర్వహాణపై రైతులకు అవగాహన కల్పించారు.

## గోనెగండ్లలో డెంగ్యూ కేసు నమోదు



**గోనెగండ్ల, నవంబరు 5, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎస్సీకాలనీలో ఏడేళ్ల బాలునికి డెంగ్యూ వ్యాధి సోకింది.దీంతో పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది ఎస్సీకాలనీలోని మురికి కాలువలలో దోమలు, ఈగలు ప్రభలకుండా ఉండేందుకు గాను మందును పిచికారి చేశారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ ఎస్సీ కాలనీ కి చెందిన బాలునికి రెండు రోజులు నుంచి జ్వరం రావడంతో కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుప త్రికి తీసుకువెళ్లారు.అక్కడ వైద్య పరీక్ష నిర్వహించి డెంగ్యూ వ్యాధి సోకినట్లు నిర్ధరణ చేయడంతో గ్రామంలోని ఎస్సీకాలనీలో పలువురికిక రక్త పరీక్షలు నిర్వహించినట్లు,కాలనీలో దోమలు ప్రభలకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## ఘనంగా జ్వాలా తోరణం



**నందికొట్కూరు,నవంబరు 5,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో అత్యంత వైభవంగా జ్వాలా తోరణం కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం అశేష భక్త జనుల మధ్య జ్వాలా తోరణం కన్నుల పండుగలా జరిగింది. ఆలయంలో స్వామివారి నామస ్మరణంతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జ్వాలా తోరణంను తిలకించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీనారాయణ ఆంజినేయస్వామి రథోత్సవం



**ఆస్పరి,నవంబరు 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని జోహారాపురం గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీనారాయణ శ్రీఆంజనేయస్వామి వారి రథోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం గంగపూజ, ఆకుపూజ, పంచామృత అభిషేకాలు చేసి ప్రత్యేక పూలతో అలంకరించారు. సాయంత్రం ఆరు గంటలకు రథోత్సవంలో లక్ష్మీనరసింహ్మాస్వామి ఆంజనేయస్వామి విగ్రహాలు కూర్చోపెట్టి పువీధుల గుండా స్వామవార్ల నామస్మరణతో రథోత్సవాన్ని లాగారు. ఈ రథోత్సవంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ గంగాధర్ ఆధ్వర్యంలో గట్టిభంధోబస్తు నిర్వహించారు. సర్పంచ్ నెల్లూరప్ప, ఎంపిటిసి శ్రీరాములు, గ్రామ పెద్దలు, రామచంద్రప్ప, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీగిరి క్షేత్రంలో జ్వాలా తోరణం



**ఆస్పరి,నవంబరు 5,ప్రభాతవార్త:** మడల పరిధిలోని బినిగేరి గ్రామ కొండలోని శ్రీఇరి క్షేత్రంలో వెలసిన శ్రీ పంచలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పురష్కారించుకొని ఆలయ నిర్వాహకులు శ్రీనివాస నాయన నమాదేవి ఆధ్వర్యంలో లక్షద్వీపోత్సవం జ్వాలా తోరణం కార్యక్రమాన్ని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి నిర్వహించారు. కార్తీక మాసం కావడంతో ఉసిరి చెట్టుకి మమిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేసి వనభోజనం నిర్వహించారు. సాయంత్రం పంచలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకి ఊరేగించారు.గ్రామ పెద్దలు భక్తుల మధ్య లక్ష దీపోత్సవం జ్వాలా తోరణం పల్లకి సేవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. గురూజి బాలజీస్వామి, అనిల్స్వామి, సంతోష్స్వామి, వైసిపి మండల కన్వీనర్ బసవరాజు, సర్పంచ్ వెంకటేష్, దత్తారెడ్డి, భీమన్న, రవిచంద్ర పాల్గొన్నారు.

## కాటసాని రామిరెడ్డికి తోపుదుర్తి ఆహ్వానం



**బనగానపల్లె, నవంబరు 5, ప్రభాతవార్త:** రాప్తాడు వైసీపీ మాజీ ఎమ్మెల్యే రాప్తాడు నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్రెడ్డి, బనగానపల్లె మాజీ ఎమె ్మల్యే కాటసాని రామిరెడ్డిని కలిసి తనసోదరుడు తోపుదుర్తి రాజశేఖర్రెడ్డి కూతురు వివాహానికి రావాలంటూ వివాహాన ఆహ్వానపత్రికను బుధవారం అందజేశారు. కుటుంబ సమేతంగా హాజరయి వధువరులను ఆశీర్వదించాలని తోపుదుర్తి ప్రకాష్రెడ్డి కోరినట్లు వైసీపీ బనగానపల్లె కార్యాలయ వర్గాలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే స్వగృహం నందు కార్తీక దీపాలంకరణ



**బనగానపల్లె, నవంబరు 5, ప్రభాతవార్త:** కార్తీక పౌర్ణమి సందర ్భంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు బుధవారం ఆయన సతీమణి కాటసాని జయమ్మ కార్తీక దీపాలను వెలిగించారు. కాటసాని జయమ్మ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర ్భంగా నియోజకవర్గ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు.

## యాగంటిలో వైభవంగా కార్తీక లక్షదీపోత్సవం

- కార్తీకదీపోత ్సవంలో పాల్గొన మంత్రి బీసీ జేఆర్ సతీమణి బీసీ ఇందిరమ్మ



**బనగానపల్లె, నవంబరు 5, ప్రభాతవార్త:** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీఉమామహేశ్వర దేవాలయంలో శుక్రవారం పవిత్ర కార్తీక మహోత ్సవంలో భాగంగా బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద పుష్కరిణిలో పున ్యస్నానాలు అచరించి ధ్వజస్థంబం వద్ద దీపాలను వెలిగించి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం రాష్ట్ర రోడ్ల భవనాలశాఖ మంత్రి జనార్ధన్రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ యాగంటి క్షేత్రానికి వచ్చి గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నుంచి తలపై దీపోత్సవంతో పెద్ద పుష్కరిణి ఎదురుగా ఉన్న వేదికపై దేస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్షదీపోత్సవం కార్యక్రమంలో పాల్గొనా ్నరు. ఆలయ ఈవో అసిస్టెంట్ కమిషనర్ డి పాండురంగారెడ్డి, యాగంటిపల్లె ఉప సర ్పంచ్ మౌలీశ్వర్రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, దేవేంద్ర శర్మ, రాఘవేంద్ర శర్మ, మంజునాద్ శర్మ, ప్రవీణ్ శర్మ, అర్బన్ సిఐ ప్రవీన్కుమార్, ఎస్ఐలు దుగ్గిరెడ్డి, కల్పన, పోలీస్సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ఘాటుగా కౌన్సిలింగ్333



**ఎమ్మిగనూరు రూరల్, నవంబర్ 05, ప్రభాతవార్త :** ఆటో డ్రైవర్లకు ఘాటు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు బుధవారం ఈ సందర్భంగా ఎస్ ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలకు వెళ్లే ఫుల్ లోడ్ తో వెళ్తున్న కూలీలు ఆటోలు, విద్యార్థుల ఆటోలును , స్టేషన్ కి పిలిపించి ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి మినిమం ప్యాసింజర్ల కంటే ఎక్కువ ఎక్కిచ్చుకున్నా, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన భారీ జరిమానా విధిస్తామని ఎస్ఐ శ్రీనివాసులు ఘాటుగా హెచ్చరించారు. అలాగే విద్యార్థులకు ఆటోలో ప్రయాణించకండి మీ నాన్నకు చెప్పి బస్సులో వచ్చే విధంగా చూసుకోండని లేదంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.మొన్న కోటేకల్ దగ్గర ఆటో ప్రమాదంలో ఇద్దరు , అలాగే అన్నమయ్య సర్కిల్ లో ఆటోలో ప్రయాణిస్తున్న విద్యార్థిని ఆటో బోల్తా పడి చనిపోయారు .కాబట్టి విద్యార్థులకు మీరు తప్పనిసరిగా ఆటోలో ప్రయాణించకండి అని సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డుల్లో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారాన్ని కృషి



**పెద్దకడబూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడబూరు లో ఆయా వార్డుల్లో నెలకొన్న తాగునీటి సమస్యను దశలవారీగా శాశ్వత పరిష్కారానికి కృషి చేయడం జరుగు తుందని గ్రామ సర్పంచ్ రామాంజనేయులు తెలిపారు బుధవారం ఒకటో వార్డు కాలనీవాసులు విజ్ఞప్తి మేరకు ప్రత్యేక వాల్ ఏర్పాటు చేసి నీటి కొరత లేకుండా పైప్ లైన్ వేయడం జరిగిందని తెలిపారు. కాలనీవాసులు నీటిని వృధా చేయకుండా అవసరం మేరకే నీటిని పట్టుకోవాలని ప్రతి వార్డుకు మంచినీళ్లు అందేలా గ్రామస్తులు సహకరించాలన్నారు తమ వార్డుకు నీటి సమస్యను పరిష్కరించి నందుకు గ్రామ సర్పంచ్ రామాంజినేయులను కాలని వాసులు మంచోది సంసోన్ బొగ్గుల రాజు తదితరులు శాలువా పూలమాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి నూతన ఎస్సైను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**వెల్దుర్తి,నవంబర్5,ప్రభాతవార్త** సాధారణ బదిలీల్లో భాగంగా ఇటీవల వెల్దుర్తి పోలీస్స్టేషన్కు నూతనంగా వచ్చి పదవీ బాధ్యతలు తీసుకున్న ఎస్సై ఎం.నరేష్ను బుధవారం వెల్దుర్తి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు ఎస్.ఖాదర్ బాష, ఎస్సైకు శాలువ, పూలమాలతో సన్మానించారు. శాంతిభద్రతల విషయంలో తాము పూర్తి సహకారం అందిస్తామన్నారు.ఆ పార్టీ నాయకులు శేషు,యల్లప్ప తదతరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరీదేవి ఆలయ అభివృద్ధికి విరాళం



**బనగానపల్లె, నవంబరు 5, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారి దేవస్థానానికి నంద్యాల జిల్లా పాలమర్రి వాస్తవ్యులు బోయ రాజు వారిధర్మపత్ని లక్ష్మీ వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధికి రూ.25 వేలు దేవస్థానం కమిటీ చైర్మన్ పివి కుమార్రెడ్డి సమయంలో ఆలయ అర్చక వేదపండితులకు అందజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతోసత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అదజేశారు.

## రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలిని కలిసిన మహేంద్రనాయుడు



**దేవనకొండ, నవంబరు05, ప్రభాతవార్త;** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మను బుధవారం కర్నూలు జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్రనాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. కర్నూలు జిల్లా ఇన్చార్జి లక్ష్మి నరసింహాతో పూల గుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో పార్టీ నిర్మాణం, బలోపేతం మరియు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిపారు. కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, కార్యకర్తల బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంపై పలు సూచనలు పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ తెలియజేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పునరుద్ధరణ దిశగా జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.

## పాములపాడు ఆదర్శపాఠశాల విద్యార్థినిలు రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపిక



**పాములపాడు, నవంబరు 5, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో జిల్లాస్థాయి ఎస్డిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో అండర్-17, గర్ల్స్ విభాగం చెస్పోటీల్లో పాములపాడు ఆదర్శపాఠశాల విద్యార్థులు ఎం జ్యోతిక, సిహెచ్ ఎలిజబెత్రాణిలు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట ్రస్థాయికి ఎంపిక య్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర విద్యార్థినిలను అభినందించారు. ఆయన మాట్లాడుతూ చెస్గేమ్లో జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి ఈనెల 7 నుండి 9 వరకు మన్యం జిల్లా పార్వతీపురం జోగంపేటలో జరిగే రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను అభినందించి రాష్ట్రస్థాయిలో కూడ ప్రతిభకనబరిచి జాతీయస్థాయికి ఎంపికై పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరుతేవాలని ఆకాంక్షించారు. ఫిజికల్ డైరెక్టర్ సాయికృష్ణ, విద్యార్థిని తల్లిదండ్రులు మనోహార్, డేవిడ్రాజులు పాల్గొన్నారు.

## చిప్పగిరి నూతన ఎస్ఐకి సన్మానం



**చిప్పగిరి, నవంబర్, 05, ప్రభాతవార్త :** చిప్పగిరి మండలంకు నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ సతీష్ కుమార్ ను బుధవారం సాయంత్రం నంచర్ల గ్రామస్తులు కలిసి శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించి సన్మానించారు..పోలీస్ స్టేషన్ కు సాధారణ బదిలీలో వచ్చినటువంటి ఎస్సై సతీష్ కుమార్ గారిని నంచర్ల గ్రామం టిడిపి నాయకులు ఉసిని రామాంజనేయులు మరియు బోయ తిమ్మప్ప ఎక్స్ ఫీల్డ్ అసిస్టెంట్ ఉసిని వెంకటేశులు, రవితేజ మర్యాదపూర్వకంగా కలిసినట్లు విలేకరులకు తెలిపారు. సందర్భంగా బోయ తిమ్మప్ప మాట్లాడుతూ అధికారులను మర్యాద పూర్వకంగా ఆలూరు టిడిపి ఇన్చార్జ్ దంపతులు వైకుంఠం జ్యోతి శివ ప్రసాద్ ఆదేశాల మేరకు కలిసినట్లు తెలిపారు. ఇంచార్జ్ వైకుంఠం ఆధ్వర్యంలో మండలంలో అభివృద్ధి పనులకు కృషి చేస్తామన్నారు. ప్రతి అధికారి సహకరించాలని కోరారు.

## అయ్యప్పస్వాముల అన్నదానానికి విరాళం



**వెల్దుర్తి, నవంబర్ 5, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని జర్నలిస్టుకాలనీలో వెలసిన శ్రీలక్ష్మీవెంకటేశ్వం సద్గురుసాయినాథఅయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్ప స్వాముల అన్నదానానికి బుధవారం ఎస్.బోయినపల్లి గ్రామ నాయకులు నర్సింగ్ అశోక్కుమార్రెడ్డి దంపతులు రూ.5 వేలు విరాళం అందించారు.కార్తీకపౌర్ణమిని పురస్కరించుకొని అశోక్కుమార్రెడ్డి దంపతులు ఆలయా నికి చేరుకొని అయ్యప్పస్వామికి అభిషేకం చేశారు. మెట్లపూజ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చ కులు యార్లపాటి శ్రీధర్శర్మ అర్చకత్వమున జరిపించారు.వెల్దుర్తి పట్టణానికి చెందిన శ్రీరామ మూర్తి, సీతమ్మ దంపతులు వారి కుటుంబసభ్యులు సైతం అన్నదానానికి విరాళం అందించారు. వీరికి ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందించారు.ఆలయకమిటీ సభ్యులు గోపినాథ్నాయుడు, మధు,చిరంజీవి,నాయకులు వెంకటనాయుడు,అయ్యప్పస్వామి మాలాధారణ భక్తులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ భక్త కనకదాసు 538వ జయంతిని ఘనంగా నిర్వహించుకోవాలి



**హొళగుంద, నవంబరు05, ప్రభాతవార్త;** శ్రీశ్రీ భక్త కనకదాసు 538వ జయంతిని ఘనంగా నిర్వహించుకోవాలని హొళగుంద మండల గౌరవాధ్యక్షులు కాలికా ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలకేంద్రమైన హొళగుందలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలూరు నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో శనివారం జరగబోయే భక్త కనకదాసు జయంతిని మాదాసి మాదారి కురువ కులస్తులందరూ ఐక్యంగా కలిసి మెలిసి ఘనంగా జరుపుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 538వ జయంతిని జరుపుకోవడానికి ప్రత్యేక జీవో విడుదల చేయాలని కోరారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, అన్ని విద్యా సంస్థల్లో, అన్ని సచివాలయాల్లో కనకదాసు జయంతిని నిర్వహించేలా ప్రభుత్వం జీవో విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎస్.కె.గిరి, మాదాసి కురువ సంఘం ఆలూరు తాలూకా ప్రధాన కార్యదర్శి పెద్దహ్యాట మల్లయ్య, గాదిలింగప్ప, వీరభద్రప్ప, మల్లికార్జున, ముద్దటమాగి, ఆనంద్, వీరేష్, పాల్గోన్నారు.

## కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు



**పాములపాడు, నవంబరు 5, ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల్లోకార్తీక పౌర్ణమి సందర ్భంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం శివునికి ఎంతో ప్రీతికరమైన మాసమని ఈ కార్తీక మాసంలో ప్రతిరోజు నది, కాల్వల స్నానాలు అచరించి దీపారాధనచేసి ప్రత్యేక పూజలు చేస్తారని ఈమాసం అంతా ఎంతో నిష్టగా పూజలు నిర్వహించి శివాలయాల్లో ధీపారాధన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అధ్యాత్మికంగా ఈమాసం అంతా కార్తీకమాసాన్ని జరుపుకుంటున్నారు.

# శిథిలమైన పడమర ప్రాతకోట ప్రాథమిక పాఠశాల

**: పాఠశాలలో 92 మంది విద్యార్థులకు 2 గదులు**
**: వర్షంపడితే పాఠశాల ఆవరణమంతా జలమయం**




**పగిడ్యాల, నవంబరు 5, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట ప్రాథమిక పాఠశాల శిథిలమైపోయింది. దీంతో రెండు గదులలో 1వతరగతి నుండి 5వతరగతి వరకు ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాభ్యాసం చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపుకు ప్రాతకోట గ్రామము గురికావడంతో 1981లో పడమర, తూర్పు ప్రాతకోట గ్రామాలుగా పున: నిర్మాణం చేపట్టడం జరిగింది. కొట్టంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల విద్య కొనసాగింది విద్యార్థుల సౌకర్యార్థం నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి తాత, మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి తండ్రి నాటి మాజీ మంత్రి వర్యులు బైరెడ్డి శేషశయనారెడ్డి హయాంలో శ్రీశైలం ప్రాజెక్టు పునరావాసం పథకం కింద పడమర ప్రాతకోటలో 23-3-1985లో 5గదులతో ప్రాథమిక పాఠశాలను నిర్మాణం చేపట్టడం జరిగింది. 1వతరగతి నుండి 5వతరగతి వరకు ఒక్కొక్క తరగతి ఒక్క గదిచొప్పున ఐదు తరగదులు ఐదు గదులలో విద్యార్థులు విద్యను అభ్యషిచేవారు. అయితే 30యేళ్ళకే పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడం భవనం పైకప్పు పెచ్చులు విద్యార్థులపై ఊడిపడటంతో ఏలాంటి ప్రమాదం జరగకుండా ఉపాధ్యాయులు ముందు జాగ్రత్తగా 5 గదులు ఖాళీచేశారు. సర్వశిక్షాఅభియాన్ కింద రెండు అదనపు గదులను నిర్మాణం చేట్టడంతో 1వ తరగతి నుండి 5వతరగతి వరకు రెండు గదులలో విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్యాభోదన చేస్తున్నారు. రెండు గదులలో ఐదు తరగతులు నిర్వహించేందుకు ఉపాధ్యాయులు నానాయాతన పడుతున్నారు. వరండాలో కొన్ని తరగతులు కూర్చోబెట్టి ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్న నేపథ్యంలో వర్ష వస్తే చాలు పరుగోపరుగోఅనీ రెండు గదులలోకి వెళ్ళవలసిన పరిస్థితి నెలకొంది. పాఠశాల ముందుగా సిసిరోడ్డు నిర్మాణం చేపట్టడంవల్ల పాఠశాల పల్లంగా మారింది. దీంతో



వర్షం పడితేచాలు పాఠశాల ఆవరణమంతా జలమయం అవుతుంది. వర్షంనీరు బయటకు పోవడానికి వీలుకాక పాఠశాల ఆవరణంలో నిలిచిపోవడంతో విద్యార్థులకు ఆడుకోవడానికి వీలులేకుండాపోతుంది. వర్షకాలంలో పాఠశాలలోకి వెళ్లడానికి ముఖ్యంగా రెండు తరగతి గదులలో కూర్చోవాడానికి విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. విద్యార్థులకు నీటివసతి కల్పించేందుకుగాను నీటి బోరు ఏర్పాటు చేశారు. అయితే మూడు సంవత్సరాలుగా పనిచేయకపోవడంతో మధ్యాహ్నం భోజన నిర్వాహకులు, తాగునీటికోసం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల ఫిల్టర్ వాటర్ ప్లాన్ ప్రారంభించడానికి



వచ్చిన ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి పాఠశాలను పరిశీలించడానికి వచ్చినప్పుడు కూడా పాఠశాల ఆవరణమంతా బురదమయం కావడం జరిగింది. శిథిలమైపోయిన పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులను ఏమైనా సమస్యలు ఉన్నాయా అనీ అడిగారు అదనపు గదులు కావాలనీ విద్యార్థులు ఎంపికి తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రెండు గదులలో 5తరగతులను నిర్వహిస్తున్నాము, 92మంది విద్యార్థులు ఉన్నారు అదనపు గదులు నిర్మించాలనీ ఎంపి డాక్టర్ శబరికి హెచ్ఎం వినతిప త్రం సమర్పించారు. స్పందించిన ఎంపి పాఠశాలకు సంబంధించిన అదనపు గదుల ఎస్టిమేషన్‌వేసి అందజయాలనీ ఇంజనీర్‌ను ఆదేశించారు. ఇంజనీరు పాఠశాలను సందర్శించి వెళ్లారనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి పాఠశాలకు ఐదు గదులను మంజూరు చేయించి పల్లంగా మారిన పాఠశాల ఆవరణంలో వర్షంనీరు నిల్వవుండకుండా తగిన చర్యలు తీసుకోవాలనీ విద్యార్థులు, వారి తల్లిదద్రులు కోరుతున్నారు.

## బాధితా కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**దేవనకొండ, నవంబరు05, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండకు చెందిన పోల్‌కల్ రంగన్న మంగళవారం రాత్రి గుండెపోటుకు గురై మృతిచెందాడు. విషయం తెలుసుకున్న దేవనకొండ మండల టీడీపీ సీనియర్ నాయకులు మలకన్న, ఆకుల వీరేష్, మధు, రాముడు, సర్పంచ్ భర్త మాల బండ్లయ్య, రాజాసాహెబ్, బాలగోవిందు, కోడుమూరు శ్రీను తదితరులు బాధితా కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. మట్టి ఖర్చులకై రూ.5 వేలు నగదును అందించారు. రంగన్న మృతి బాధాకరమని వాపోయారు. బాధితా కుటుంబం ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు.

## సిఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- మంత్రాలయం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మాధవరం అమరనాథ్‌రెడ్డి**



**మంత్రాలయం, నవంబరు05, ప్రభాతవార్త;** అర్హులైన లబ్ధిదారులు సిఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని మంత్రాలయం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మాధవరం అమరనాథ్‌రెడ్డి కోరారు. మంత్రాలయం మండలం లోని మాధవరం గ్రామంలో వడ్డే శారదమ్మ అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. వారికి సంబంధించిన మెడికల్ ఖర్చులకు సంబంధించి దాదాపు రూ.50 వేలు సీఎం రిలీఫ్ ఫండ్‌ను జిల్లా టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు మంత్రాలయం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు అమరనాథ్‌రెడ్డి, యువ నాయకులు క్రిష్ణమోహన్‌రెడ్డి, వడ్డే శారదమ్మ భర్తకు చెక్కును బుధవారం అందజేశారు. వారు మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన వారు, ఆసుపత్రుల్లో ఖర్చు పెట్టుకున్న వారు సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నాయకులు నారాయణ, నర్సారెడ్డి, ఉమాకాంత్, నరసింహులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయరంగ సమస్యలపై ఐక్యంగా పోరాడుదాం

**- ఎస్టీయూ నాయకుల పిలుపు - ఎస్టీయూ మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక**



**హొళగుంద, నవంబరు05, ప్రభాతవార్త;** ఉపాధ్యాయరంగ సమస్యలపై ఐక్యంగా పోరాడుదామని ఎస్టీయూ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పాఠశాలలో ఎస్టీయూ మండలశాఖ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఇందులో మండల గౌరవాధ్యక్షులుగా ఎస్.పోతురాజు, మండలాధ్యక్షులుగా కె.శరణబసప్ప, ప్రధాన కార్యదర్శిగా డి.పాండురంగ, ఆర్థిక కార్యదర్శిగా కె.శ్రీని వాసులు, మండల మహిళా కన్వీనర్‌గా యు.సరోజమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా రిటైర్డ్ హెచ్ఎం జె.రమేష్ పాల్గొన్నారు. జిల్లా కౌన్సిలర్లుగా జి.దొడ్డబసప్ప, ఎంపీ సుకన్న, డి.చిన్నప్పరెడ్డి, బి.టి.ఖలందర్, ఎన్.ఈరన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా విధుల్లో చేరిన డీఎస్సీ విజేతలకు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మండల శాఖ తరపున ప్రతిఒక్కరికీ దాదాపు 130 మంది ఉపాధ్యాయులకు ఎస్ఆర్‌లు పంపిణీ, ప్రొఫార్మాలను ఇటీవల అందించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయరంగ సమస్యలపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మండల ఉపాధ్యక్షులుగా కె.ఆర్.నాగరాజశెట్టి, బి.గాదిలింగప్ప, పి.చిరంజీవి, డి.కుమార్‌నాయక్, మండల కార్యదర్శులుగా కె.హనుమంతప్ప, బి.సురేష్, దేవిడ్, మిన్నారావు, ఆర్థిక కమిటీ సభ్యులుగా కె.మంజుల, బి.రమేష్, రవినాయక్ తదితరులను ఎన్నుకున్నారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## నంద్యాల ఐయంఏ మహిళా విభాగ నూతన కార్యవర్గం ఎన్నిక



**నంద్యాల, నవంబరు 5, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాలైయంఏ మహిళా విభాగం నూతన కార్యవర్గం ఎన్నిక బుదవారం నిర్వమించారు అందులో అద్యక్షరాలుగా డాక్టరు మాదవి, కార్యదర్శులు సునీత, శైలజలను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుదవారము ఐయంఏమహిళా విభాగం సర్వసభ్యసమావేషము నిర్వహించారు. అందులో 250 మంది మమిళా వైద్యులు నంద్యాలైయంఏ ఉన్నారు. రెండు సంవత్సరాల పదవీ కాలానికి 38మంది తో పూర్తి స్థాయి కార్యవర్గాన్ని సీనియర్ వైద్యులుడాక్టరు నగమని డాక్టరు నర్మద డాక్టరు వసుద డాక్టరు లక్ష్మిసౌజన్యపర్యవేక్షణలో సమావేషము నిర్వహించారు. అందులో ఐయంఏ మహిళా విభాగం నూతన అద్యక్షురాలుగ మధుచిన్నపిల్లల్ల అనుపత్రి నిర్వాహకురాలు సీనియర్ అనస్తిషియా వైద్యనిపుణులు డాక్టరు మాదవి ఎంపికైనారు. అలాగే కార్యదర్శులుగా డాక్టరు పెసల సునీత, డాక్టరు శైలజలు ఎన్నుకోబడ్డారు అలాగు కోశాదికారి డాక్టరు హరిత ఉపాద్యక్షులుగా డాక్టరు నాగరేఖ డాక్టరు ధనలోక్ష్మి ,సంయుకత్త కార్యదర్శులుగా డాక్టరు శశికిరణ్, డాక్టరు నెట్లశిల్ప,డాక్టరు సింధుశ్రీ డాక్టరు గీతావాని, అర్గనైజింగ్ కార్యదర్శులుగా డాక్టరు వేమిరెడ్డి రాదిక, డాక్టరు రజనీ డాక్టరు తనూజ, డాక్టరు దివ్య,డాక్టరు మల్లేశ్వరీ ఎనిక కాగా కార్యవర్గ సభ్యులుగా డాక్టరు సునీత, డాక్టరు అనిత, డాక్టరు బారతి, డాక్టరు ప్రియదర్శణి, డాక్టఉరు వకుల క్రాంతి డాక్టరు మధు ప్రీతి .డాక్టరు స్పూర్థి,డాక్టరు ప్రసన్నలక్ష్మి, డాక్టరు అనూష, గింజుపల్లి,డాక్టరు ఫాతిమా, డాక్టరు బాగ్యలక్ష్మి, డాక్టరు అనుప్రియ, డాక్టరు శివజ్యోతి, డాక్టరు చారిష్మాలు ఎన్నికయ్యారు,ఐయంఏరాష్ట్ర విభాగములో ఉన్న డాక్టరు వసుధ,డాక్టరు లక్ష్మిసౌజన్య గతంలో నంద్యాల ఐయంఏ మహిళా విభాగానికి నాయకత్వం వమించిన డాక్టరు నాగమణి, డాక్టరు నర్మద డాక్టరు కల్పన, డాక్టరు అరుణకుమారిలు ప్రత్యేక అహ్వానితులు పాల్గొన్నారు. నూతన నంద్యాల ఐయంఏ రాష్ట్ర మాజీ అద్యఓలు డాక్టరు రవికృష్ణ ఉపాద్యక్షులు డాక్టరు విజయబాస్కరరెడ్డి రాష్ట్ర కమిటి సభ్యులుడాక్టరు మదుసూదనరెడ్డి నంద్యాల ఐయంఏ అద్యక్షులు డాక్టరు మదుసూదనరావు, కదర్యదర్శ డాక్టరు పనీల్‌కుమారు డాక్టరు సహదేవుడు డాక్టరు అనీల్‌కుమారు పాల్గొన్నారు.నూతనకమిటిఃః అద్యక్షుల, కార్యదర్శులు మాట్లాడుతూ గతకొంత కాలంగా గిరిజన ప్రాంతాల్లో వైద్యశిబిరాలు, విద్యాసంస్థలులో బాలికలకు అరోగ్య అవగామణ సదస్సులు వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

## ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం పై వాలంటీర్లకు శిక్షణ



**చిప్పగిరి, అక్టోబర్, 30, ప్రభాతవార్త :** చిప్పగిరి మండలంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం పై ఎన్ఆర్ఈజీఎస్ వాలంటరీకు టీచర్స్ శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో కార్యాలయం నందు గురువారం నిర్వహించారు. ఏపీవో జుబేర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీడీవో అల్ల బకాష్ ఎంఈఓ. శ్రీమతి సావిత్రమ్మ హాజరైనారు. కర్నూలు జిల్లా వయోజన విద్యా సూపర్వైజర్ శ్రీ కె రమణయ్య హాజరై చిప్పగిరి మండలం నందు 1570 మంది నిరక్ష రాశులను అక్షరాసులుగా చేయడం జరుగుతుందని చెప్పడం జరిగినది. అదేవిధంగా వాలంటరీ టీచర్స్ కు మీ గ్రామాలలో మీకు ఇచ్చిన టార్గెట్ ప్రకారము. ఒక వాలంటరీ టీచర్ పదిమందికి చదువు చెప్పాలని మండలంలోని చదువురాని నిరక్షరాశులకు చదవడం రాయడం చిన్నచిన్న లెక్కలు చేయడము వంటివి నేర్పించాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ అక్షరాస్యత గురించి చెప్పడం జరిగినది. హాజరైన మండల ఎంపీడీవో వాలంటరీ టీచర్స్ ను ఉద్దేశించి మీకు కేటాయించిన పదిమందికి మీరు చదువు చెప్పాలని చదువు యొక్క ఆవశ్యకతను గురించి వివరించి చెప్పారు మండలం నందు ఉల్లాస అక్షరాంధ్ర కార్యక్రమం ఒక యజ్ఞంలో జరగాలని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ప్రతిరోజు సాయంత్రం ఒక గంట పాటు చదువు చెప్పాలని అన్నారు. చదువు నేర్చుకున్న నిరక్షరాశుల పురుషులకు మార్చిలో ఎన్ఐఓఎస్ పరీక్ష ఉంటుంది ఆ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మండల ఎంఈఓ మాట్లాడుతూ గ్రామాలలో నిరక్షరాశులయిన పురుషులకు చదువు నేర్పించాలని ఏ ఇంటిలో అయినా ఇంటి పెద్ద చదువుకున్నరో ఆ ఇల్లు చదువు సిరి సంపదలతో మరియు నాగరికతతో ఉంటుందని అన్నారు మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని పేర్కొన్నారు. ప్రతి పిల్లవాడు పాఠశాలలోఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది రఘు, భూపాల్ పాల్గొన్నారు.

## ప్రారంభమైన గౌరమ్మ వేడుకలు



**హాలహర్వి, నవంబరు05, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హాలహర్వి, బాపురం, గూళ్యం, చింతకుంట తదితర గ్రామాల్లో బుధవారం పౌర్ణమి సందర్భంగా గౌరమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి. గౌరమ్మ వేడుకల సందర్భంగా భక్తులు అమ్మవారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, గణపతిపూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఇంటి ఆడపడుచులు చక్కెర హారతులతో పూజలు నిర్వహించారు. ఈ వేడుకలు మూడు రోజులపాటు నిర్వహిస్తారు.

## తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

**- ఏపీ రైతు సంఘం**

**పాములపాడు, నవంబరు 5, ప్రభాతవార్తః** తుఫాన్ వల్ల, ఈసంవత్సరం అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ప్రభుత్వం తక్షణమే రైతులకు అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, కౌలు రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి సామన్నలు డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ పాములపాడు మండలంలో కేవలం 7 గ్రామాలకే అధికారులు పంట నష్టపరిహారం నివేదికలు అందించారని 14 గ్రామాలు ఉన్నప్పటికి 7 గ్రామాలు ఇవ్వడం పట్ల అగ్రహం వ్యక్తపరిచారు.ఖరీఫ్ సీజన్‌లో మొదట వర్షాలు లేక ఒకసారి పంటను రైతులు దున్నేసి మళ్లీ వేయడంతో ఈఖరీఫ్ సీజన్‌లో అధిక ఖర్చులు వచ్చాయని మళ్లి వేసిన పంటకు అధికవర్షాలు రావడంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు అధిక పెట్టుబడులుపెట్టి తీవ్రంగా నష్టపోయారని మండలంలో అన్నిగ్రామాలకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. నాయకులు మేకల రాజు, శ్రీను, రాజన్నలు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**రుద్రవరం, నవంబరు 5, ప్రభాతవార్తః** మండల పరిధిలోని పలు గ్రామాల్లో వెలసిన శివాలయాలతో పాటు శ్రీవాసాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తులు నిర్వహించారు. వాసాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో మానస సరోవర లింగేశ్వం స్వాముల వారికి హోమాయజ్ఞంలు నిర్వహించారు. నంద్యాల జిల్లా ఐషర్ ట్రాక్టర్ ఓనరు చెన్నకేశవుల వెంకటరమణ, ధర్మపత్ని ధనలక్ష్మీ దంపతులు ఇరువురు హోమంలో పాల్గొని దిగ్విజయంగా పూర్తిచేశారు. కార్తీక పౌర్ణమి వేడుకలకు వచ్చిన భక్తాదులందరికి ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపిశర్మ, శివయ్య స్వామివారికి ప్రత్యేక అభిషేక కుంకుమార్చన గోత్రనామార్చన కార్య క్రమాలునిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధ్యక్షులు సింగతల మధుసూధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఎల్వి రంగనాయకులు శెట్టి, కోశాధికారి కానాల ఈడిగ నరసింహులు, ట్రేజరీ మరియు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి సేవలో కోలాట కార్యక్రమాలు,స్వామివారి కీర్తన కార్యక్రమాలు భక్తులకు చూడముచ్చటగా ఏర్పాటు చేశారు. భక్తాదులందరికి అల్పాహారం, భోజన వసతిని ఏర్పాటు చేశారు. ఈకార్తీకపౌర్ణమి వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుడా సిఐ దస్తగిరిబాబు ఆదేశాల మేరకు ఎస్ఐ మహమ్మద్ రఫీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మహానందిలో ఏపీ భవన్ సలహాదారు పూజలు



**మహానంది, నవంబరు 5, ప్రభాతవార్తః** మహానంది పుణ్యక్షేత్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సలహాదారులు ఆశోక్ కుమార్ జైన్ పూజలు నిర్వహించారు. బుధవారం స్వామివారి దర్శనార్థమై వచ్చిన ఆయనకు దేవస్థానం సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి స్వాగతం పలికారు. శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం యాగశాల వేదపండితులు రవిశంకర్ అవధాని, వేదమంత్రోచ్చరణ మధ్య కండువాతో సన్మానించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట గిద్దలూరు ఎఫ్‌డివో నిషాకుమారి, రేంజ్ అధికారులు నాజిర్ జా, ఉదయ్ దీప్, డి.ఆర్.ఓ హైమావతి, ఎఫ్‌బివో రాణా ప్రతాప్ ఉన్నారు.

## నిభంధనలకు నీళ్ళు వదిలిన బాణా సంచాదుకాణాల నిర్వాహకులు



**ఆలూరు,నవంబరు 5,ప్రభాతవార్త:** గౌరి నోముల సందర్భంగా పట్టణంలో ఎలాంటి అనుమతులు నిభంధనలకు నీళ్ళు వదిలి బాణా సంచాదుకాణాలు ఏర్పాటు చేసుకోవడంపై విమర్శలు వెల్లువెతున్నాయి. భాణా సంచాదుకాణం ఏర్పాటు చేసుకునేందుకు స్తానిక తహసిల్దార్, పోలీసులు, ఆర్డీవో కార్యాలయాల నుండి అనుమతి పొందాలి. కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే నిత్యం ఎంతో రద్దీగా ఉండే ప్రాంతంలో బాణా సంచాదుకాణాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఫైర్ సర్వీస్ అనుమతి, బాణ సంచా దుకాణాల మధ్య 10 మీటర్ల దూరం ఉండాలి, దుకాణాల వద్ద నీటి డ్రమ్ములు, ఇసుక బకెట్లు, ఉండాలి కానీ ఇవేవి లేకుండానే అనుమతి ఇవ్వాల్సిన రెవెన్యూ కార్యాలయం వద్దే ధర్జాగా నిభంధనలకు నీరు వదిలి వ్యాపారాలు చేసుకుంటున్నారు. పర్యవేక్షించాల్సి న అధికారులు నిర్లక్ష్యం వహించడంపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏదైన ప్రమాదం జరిగితే ఎవరు భాధ్యత వహిస్తారని పలువురు ప్రశ్నించారు. బాణాసంచాదుకాణాలను ఎలాంటి ఇబ్బందులు లేని ఖాళీ ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని పలువురు కోరారు.

## సచివాలయం తనిఖీ చేసిన ఎంపిడిఓ



**నందికొట్కూరు,నవంబరు 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని శాతనకోట గ్రామంలోని సచివాలయాన్ని బుధవారం మండల అభివృద్ధి అధికారి సుబ్రమణ్యం శర్మ అకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రికార్డులను, అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రజల నుండి అర్జీలను తమ పరిధిలో వెంటనే పరిష్కారించాలని, ప్రధానంగా సమయ పాలన పాటించి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ వెంకటరంగనాయక్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్-బజరంగ్దళ్ ఆధ్వర్యంలో..



**కర్నూలు విద్య, నవంబరు 5, ప్రభాతవార్తః** హతాత్మదివాస్‌ని పురస్కరించుకొని విశ్వ హిందూ పరిషత్ - బజరంగ్దళ్ ఆధ్వర్యంలో అమీలియా హాస్పిటల్ వారి సౌజన్యంతో ఈతాంద్రపాడు గ్రామంలో నీలకంఠేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో మెగా వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్నవారికి సంబంధిత వ్యాధులకు ఉచిత పరీక్షలు మరియు మందులు అందజేశారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, ఉపాధ్యక్షులు గోవిందరాజులు, జిల్లా కార్యదర్శి ఈపూరి నాగరాజు, జిల్లా సమరస్యత ప్రముఖ్ నవీన్, జిల్లా బజరంగ్దల్ సంయోజన తేజ, కర్నూలు జిల్లా గోరక్ష ప్రముఖ్, కర్నూలు గ్రామీణ ప్రఖండ ప్రబారి బెస్త పరశురాముడు తదితరులు పాల్గొన్నారు. అలాగే నీలకంటేశ్వరస్వామి దేవాలయంలో గత 25 సంవత్సరాలుగా నిర్విరామంగా స్వామివారి అనుగ్రహంతో అమ్మవారి యొక్క కృపతో భక్తాదుల సహాయ సహకారాలతో కార్తీక పౌర్ణమి నిర్వహించబడుతుందని ఈసంవత్సరం కూడ గాయత్రి యజ్ఞం అమ్మవారికి లలితా సహ స్రనామ స్తోత్రంతో కుంకుమార్చన వివిధ అధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్నాయని మధ్యాహ్నం ప్రసాద వితరణ జరిగింది.

## పిల్లలకు మంచి నడవడికను నేర్పించాలి..



**ఆదోనిలీగల్, నవంబరు05, ప్రభాతవార్త;** ఆదోనిలోని డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్‌వెన్షన్ సెంటర్ (డీఈఐసీ) ఆధ్వర్యంలో బుధవారం చైల్డ్ సెక్స్యువల్ అబ్యూస్‌పై అవగాహన కార్యక్రమాన్ని మున్సిపల్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెడియాట్రిషియన్ డా.నవీన్‌కుమార్, సైకాలజిస్ట్ పుల్లంరాజు ముఖ్య వక్తలుగా పాల్గొని పిల్లల భద్రత, మానసిక ఆరోగ్యం, సమాజం బాధ్యతలపై విలువైన సూచనలు చేశారు. ఎంఈఓలు భూపాల్‌రెడ్డి, శ్రీనివాసులు, ఎస్ఐ రామ్‌నాథ్, పాఠశాల హెచ్ఎం మల్లికార్జున, ఐసీడీఎస్ సిబ్బంది రాగిణి, శక్తి టీం సభ్యులు రాజేశ్వరి, కోర్టు ప్రతినిధులు ఈరన్న, డీఈఐసీ సిబ్బంది హాజరయ్యారు. డాక్టర్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ పిల్లలపై లైంగిక దుర్వినియోగం సమాజానికి పెద్ద సవాలు అని, ప్రతి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుడు పిల్లలకు సేఫ్ టచ్-అన్ సేఫ్ టచ్ గురించి అవగాహన కల్పించాలన్నారు. పిల్లల మాటలు శ్రద్ధగా వినడం, వారికి భద్రత కల్పించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. సైకాలజిస్ట్ పుల్లంరాజు మాట్లాడుతూ చైల్డ్ సెక్స్యువల్ అబ్యూస్ వల్ల పిల్లల మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. వారికి ధైర్యం, ఆత్మవిశ్వాసం కలిగించడానికి కుటుంబం మరియు ఉపాధ్యాయుల మద్దతు చాలా ముఖ్యమన్నారు. వక్తలు పీఓసీఎస్ఓ చట్టం గురించి వివరించి, పిల్లల హక్కుల రక్షణలో ప్రభుత్వ విద్యా సంస్థలు, సామాజిక సంస్థలు కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. డీఈఐసీ ఆదోని బృందం ఆధ్వర్యంలో పిల్లల రక్షణ, లైంగిక దుర్వినియోగం నివారణ, మరియు శిశు హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా నిర్వహించబడిందని తెలిపారు. ప్రతి శిశువుకు సురక్షితమైన బాల్యం-మనందరి బాధ్యత అని చెప్పారు.



## అప్పుల బాధ భరించలేక రైతు ఆత్మహత్య



**హాలహర్వి, నవంబరు05, ప్రభాతవార్త;** అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని బల్లూరు గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, భార్య లక్ష్మి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహేష్‌గౌడ్(40) అనే రైతుకు మూడు ఎకరాల పొలం ఉంది. అలాగే సిద్ధాపురం గ్రామంలో 6 ఎకరాల పొలం కౌలుకు తీసుకుని మిరప పంటను సాగుచేశాడని తెలిపారు. అయితే 6 సంవత్సరాల నుంచి మిరప పంటకు గిట్టుబాటు ధర లేక పంటకు పెట్టుబడి ఖర్చులు కూడా రాకపోవడంతో అప్పులు ఎక్కువయ్యాయని తెలిపారు. పంటకు చేసిన అప్పులు రూ.6 లక్షలు కావడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనస్థాపానికి గురై ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని ఆమె తెలిపారు. ఇరుగుపొరుగు వారు గమనించిన వెంటనే చికిత్స నిమిత్తం బళ్లారి ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మహేష్‌గౌడ్ మృతిచెందాడని భార్య లక్ష్మి తెలిపింది. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న మహేష్‌గౌడ్ మృతిచెందడంతో కుటుంబ సభ్యులు బోరుమని విలపించారు. మృతుడి భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హాలహర్వి ఎస్ఐ మారుతి బుధవారం తెలిపారు.

## కళగానే మిగిలిన ఒకరోజు చైర్మన్ చెల్లని సంతకం



**ఆత్మకూరు, నవంబర్ 5, ప్రభాతవార్త:** ఆత్మకూరు పురపాలక సాదారణ కౌన్సిల్ సమావేశం వాడివేడిగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా అధ్యక్షతన బుధవారం జరిగింది. మున్సిపాలిటిలో 24వార్డులను 28వార్డుల పెంపునకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. వార్డుల అంశాన్ని ఆమోదించాలని అక్టోబర్ 9వతేదిన మున్సిపల్ సమావేశం నిర్వహించారు. పురపాలక అధికారులు వార్డుల విభజన సక్రమంగా చేయలేదంటూ ఆజెండా అంశాన్ని వాయిదా వేశారు. వార్డుల విభజన సత్వరమే చేయాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు ఉండడంతో అక్టోబర్ 10వతేదిన మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ విషయం చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్‌లకు అధికారులు తెలుపగా వార్డుల విభజన సరిగా చేయలేదంటూ మేము ఒప్పుకోలేదని, కౌన్సిల్ సమావేశానికి రావడం లేదని చెప్పారు. దీంతో అధికారులు, కొంత మంది కౌన్సిలర్లు వైస్ చైర్ పర్సన్ పువ్వాడి దివ్యను ఒకరోజు చైర్ పర్సన్ సీట్లో కూర్చోబెట్టి ఆజెండా అమోదించి అధికారులకు పంపించారు. వైస్ చైర్ పర్సన్ వార్డుల విభజనను ఆమోదించే అధికారం లేదని ఆ తీర్మాణం చెల్లదని రాష్ట్రస్థాయి అధికారులు ఫైల్ వెనక్కు పంపారు. దీంతో అధికారులు చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా దృష్టికి తీసుకెళ్లి బుదవారం కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, కో ఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్‌లు అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. మాకు సమాచారం ఇవ్వకుండా మీరు ఎలా ఆజెండా ఆమోదిస్తారని మున్సిపల్ అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. జరిగిన పొరపాటుకు సంబందిత శాఖ అధికారులు క్షమాపణ చెప్పడంతో ఆజెండా అంశాన్ని ఆమోదించారు. గుంతలు ఏర్పడిన లోతట్టు కాలనీలో రహాదారులపై బిల్కు తరలించాలని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.కోటితో చేపట్టనున్న రహాదారులు, కాల్వలకు సంబందించిన అంశాలపై కౌన్సిల్‌లో ఆమోదించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ రాజాగోపాల్, కమీషనర్ రమేష్‌బాబు, ఏఈ షాహీర్‌బాష, కౌన్సిలర్లు గౌస్‌లాజం, సుల్తాన్, ప్రకాష్, సుగుణమ్మ, తిరుపమయ్య, పాల్గొన్నారు.

## పత్తికొండలో ఘనంగా ఏపి ధభ్యూజెఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



**పత్తికొండ,నవంబరు 5,ప్రభాతవార్త:** పట్టణంలో ఏపి ధధభ్యూజెఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. బుధవారం స్తానిక శారదా వృద్ధిశ్రమంలో వృద్దులకు, పళ్ళను పంపిణి చేశారు. ఏపి ధభ్యూజెఎఫ్ రాష్ట్ర నాయకులు నాగలింగన్న, రామాంజనేయులు యాదవ్ మాట్లాడడుతు ఏపి ధభ్యూజెఎఫ్ నిరంతరం జర్నలిస్టుల కోసం పని చేస్తుందన్నారు, రాష్ట్ర ప్రభుత్వ జర్నలిస్టులకు ఇవ్వాల్సి న అక్రిడేషన్ ఇవ్వడంలో కాలయాపన చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అంధించిన ప్రభుత్వం జర్నలిస్టుల విషయంలో అక్రిడేషన్ ఇవ్వక పోవడం విచారకరమన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం స్పంధించి తక్షణమే జర్నలిస్టులందరికి అక్రిడేషన్లు ఇవ్వాలని వారు కోరారు. ఏపి ధభ్యూజెఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు చిన్నారెడ్డి, కార్యదర్శి రాముడు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బురద కుంటగా మారిని ప్రభుత్వ పాఠశాల



**నందికొట్కూరు,నవంబరు 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని దామగట్ల గ్రామంలో దళితవాడలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాల ఇటీవలే కురిసిన వర్షాలకు బురద కుంటగా మారిందని దీంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్ళ లేని పరిస్థితి ఏర్పడిందని అయిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి పి.మద్రిస్వామి ఆరోపించారు. బుధవారం బురదతో నిండి పోయిన పాఠశాలను పిడియస్‌యు బృందం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం దత్తత గ్రామంగా చేసి దళితవాడలో ప్రత్యేక కోటా కింద కేవలం షెడ్యూల్ క్యాస్ట్ వారికే పాఠశాల కట్టించింది కానీ అందులో ఎలాంటి వసతులు లేవని పాఠశాల చుట్టు పిచ్చిమొక్కలు, కంపచెట్లు పెరిగిపోయిన ఎవరు పట్టించుకోవడంలేదన్నారు. మూడు రోజులుగా పాఠశాల బురద కుంటలా మిరిందని వెంటనే తగు చర్యలు తీసుకొని విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు అసిప్, సాయి పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**జూపాడుబంగ్లా, నవంబరు 5, ప్రభాతవార్త :**



దివ్యాంగ చిన్నారుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారి బగారు భవిష్యత్తుకు బాటలు వేయాల నిరిటైర్డ జడ్జి మోహన్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన జూపాడు బంగ్లా లోని జంగాల పేట ప్రాథమిక పాఠశాలలో భవితా కేంద్రంలో పల్లె ప్రియాంక సేవా సమితి ఆధ్వర్యంలో భవిత కేంద్రానికి అవసరమైన బీరువాతో పాటు చిన్నారులకు అవసరమైన వస్తువులు, లెర్నింగ్ మెటీరియల్ ను పంపిణి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బషీర అహ్మద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రిటైర్డ్ జడ్జి మాట్లాడుతు చిన్నారులకు తమ సేవా సమితి తరపున అవసరమైన ఉపకరణాల పంపిణికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే దివ్యాంగ చిన్నారుల తల్లిదండ్రులకు సామాజికంగా, న్యాపరంగా సమస్యలపై ఎలా ఎదుర్కోవాలి అన్న అంశంపై తగిన చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి నిర్వాహకులు విశ్రాంత ఉపాధ్యాయులు శివరాముడు, సత్యనారాయణ, ధర్మారెడ్డి, రిటైర్డ్డ మెడికల్ ఆఫీసర్ మౌలాలి, ఫిజియోథెరఫీ వైద్యులు శ్రీధర్, ప్రత్యేక ఉపాధ్యాయులు నాగేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి, మౌళిక సదుపాయాలపై సమీక్షా సమావేశం

**నంద్యాల హాస్పటల్,నవంబరు 5, ప్రభాతవార్త:**
పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి, మౌలిక సదుపాయాలపై మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎం.పి.బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ ఆస్పత్రిలో నోలకొన సమస్యలు,మౌలిక సదుపాయాలు, అభివృద్ధి వైద్యసేవలు, మరియు మానవ వనరుల కొరతపై అధికారులతో చర్చించారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతు ప్రభుత్వ అభివృద్దే లక్ష్యంగా ఆసుపత్రిలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలన్నింటిని యుద్ద ప్రాతిపదికన పరిష్కారిస్తామన్నారు. జిల్లాలోనే ఆదర్శ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఆసుపత్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ని పూర్తిస్థాయిలో ఆధునీకరించేందుకు ప్రత్యేక దృష్టి సాధిస్తామన్నారు.ఇందులో బాగంగా గతంలోనే



క్రిటికల్ కేర్ యూనిట్‌కు భూమి చేశామని గుర్తు చేశారు. మళ్ళీ కొత్తగామహిళల భక్రద్రతరక్షణ కోసం వన్ స్టాప్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. హాస్పటల్‌కు అవసరమైన డాక్టర్ల కొరతను పారామెడికల్ సిబ్బంది కొరతను వెంటనే గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కారిస్తామన్నారు. మెరుగైన వైద్య సేవలు అంధించడానికి తగినంత మంది సిబ్బందిన త్వరలోనే నియమిస్తామన్నారు.ప్రభుత్వ ఆస్పత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఎన్ని ఎక్కువ ఆపరేషన్లు జరిగితతే అంత డబ్బు ఆసుపత్రి అభివృద్ధికి నిధులు సమకూరుతుందన్నారు,.ఈ నిధుల ద్వారానే ఆసుపత్రి అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల నుండి వెళుతున్న మురుగునీరు (డ్రైనేజీ)సమస్యను శాశ్వతంగా పరిష్కారించేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సంభంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. నంద్యాల ప్రాంతంలో అనవసరంగా సిజిరియన్ ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతున్నట్లు మంత్రి దృష్టికి వచ్చిందని దీనిపై ఆయన తీవ్ర ఆంధోళన వ్యక్తం చేశారు. సాధారణ డెలివరీలను ప్రోత్సాహించాలని కృత్రిమంగా కడుపు కోసి పిల్లలను బయటికి తీయకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. ఈ విషయంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ప్రత్యేక శ్రద్ద వహించాలని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ, ఆసుపత్రి సూపరింటెండెంట్, అభివృద్ది కమిటీ సభ్యులు,మున్సిపల్ కమీషనర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఫ్యాన్‌లో.. వర్గపోరు..!

**: జలదుర్గంలో నిలిచిన కోటి సంతకాల సేకరణ**
**: పట్టించుకోక పోతే అంతే సంగతులు**

**ప్యాపిలి నవంబర్ 5ప్రభాతవార్త:**
అధికారమే పరమావధిగా భావించే రాజకీయ పార్టీలలో అసమ్మతి రాగాలు సహజమే. అయితే నాయకుల పర్యవేక్షణ లోపంతో పాటు కష్టపడే వారికి ప్రాధాన్యత ఇవ్వక పోవడం వల్ల, పని చేయని వారికి పట్టం కట్టడం అసమ్మతి జ్వాలలను రగిలిస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉంటే అందరు కావాలి.. అధికారంలో ఉన్న సమయంలో కొంత మందే కావాలనే నేతల ధోరణి వల్ల వర్గపోరు ఏర్పడుతోంది. అధికార దర్పం ప్రదర్శించిన ఫ్యాన్ పార్టీలో వర్గపోరు రాజ్యమేలుతోంది. ప్యాపిలి మండలంలోని గ్రామాలలో వైకాపాలో వర్గపోరు జోరుగా సాగుతోంది. మండలంలోని జలదుర్గం గ్రామంలో వైసీపీ నాయకుల మధ్య తలెత్తిన వర్గపోరు వ ల్లకోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిలిచి పోయింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టింది. అయితే జలదుర్గంలో ఒక వర్గం తిరిగి సంతకాల చేపడితే, మరో వర్గం ఇంటిదగ్గరనే సంతకాల సేకరణ చేపడుతున్నట్లు కార్య కర్తలు చెప్పుతున్నారు.ఐదు సంవత్సరాల వైకాపా ప్రభుత్వంలో లబ్ది పొందిన నాయకులు వర్గపోరుతో కోట్లాడుతుంటే మా పరిస్థితి ఏమిటని కార్యకర్తలు వాపోతున్నారు.



టీడీపీ బలంగా ఉన్న జలదుర్గంలో ఫ్యాన్ లో నెలకొన్న వర్గపోరును అధిష్టానం పట్టించుకోక పోతే ఫ్యాన్ నష్టపోయే ప్రమాదం ఉందని కార్యకర్తలు చెప్పుతున్నారు.ఇప్పటికైనా మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి జోక్యం చేసుకొని గ్రామంలో వర్గపోరును నివారించి ఫ్యాన్ స్పీడ్ ను పెంచాలని కార్య కర్తలు కోరారు..

## మల్లన్న భక్తులతో చైర్మన్ మాట మంతి

**శ్రీశైలం ప్రాజెక్టు నవంబర్ 5,ప్రభాతవార్త:**



శ్రీశైలం క్షేత్రంలో వైభవోపేతంగా జరుగుతున్న కార్తిక మాసోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైలం ధర్మకర్తల మండలి నూతన చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు భక్తులతో మాటా మంతి చేశారు. శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థమై ఆలయం లోపలికి వెళుతున్న భక్తులతో ఏర్పాట్లపై ముచ్చటించారు. దేవస్థానం ఆధ్వర్యంలో నడపబడుతున్న అన్న ప్రసాద వితరణ భవనంలో జరుగుతున్న అన్నదాన వితరణ ను పరిశీలించారు. భక్తులకు అందజేస్తున్న అన్న ప్రసాద వితరణ అంశాలపై సంబంధిత విభాగం అధికారులతో అడిగి తెలుసుకున్నారు.భక్తులకు అందజేస్తున్న అన్న ప్రసాద వితరణ భక్తులకు సంతృప్తికరంగా ఉండేలా చూడాలని సూచించారు. చైర్మన్ భక్తులకు స్వయాన అన్న ప్రసాదము వడ్డించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన విభాగం పర్యవేక్షకురాలు దేవిక ఉన్నారు.

## చిప్పగిరిలో పురాతన పాతర కూలి.. రంధ్రం

**చిప్పగిరి, నవంబర్, 05, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన చిప్పగిరి నీటి ట్యాంకు ప్రక్కన మెయిన్ రోడ్డుపై పురాతన పాతర ధ్వంసమై భయం భయంగా మారిన సంఘటన మండల కేంద్రమైన చిప్పగిరి లో బుధవారం చోటు చేసుకుంది. చిప్పగిరి ఎలిమెంటరీ స్కూల్ పక్కన రోడ్డుకు పక్కన పురాతన కాలం పెద్దలు ధాన్యం దాచి ఉంచేందుకు పాతరలను ఉపయోగించేవారు. ఇటీవల కురుస్తున్న నీరు నిల్వ రోడ్డుపై ఉండి పాతర కూలి కూలిపోయి పెద్ద ఎత్తున రంధ్రం ఏర్పడింది. దీంతో గ్రామస్తులు చిన్నపిల్లలు విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పోలీస్ సిబ్బందికి, గ్రామపంచాయతీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అధికారులు వెంటనే పాతర రంధ్రాన్ని పూడ్చి ప్రమాదం నుండి అరికట్టాలని గ్రామ ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## ఆసుపత్రి, మెడికల్ కాలేజ్ సమస్యలు తీరుస్తాం..

**: వైద్య విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలి**
**: మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు**



**కర్నూలు, నవంబర్ 5, ప్రభాతవార్త :**
కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజ్ లోని అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి తెలిపారు. బుధవారం సాయంత్రం మెడికల్ కాలేజ్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ అన్ని వైద్య విభాగాల అధికారులతో వసతులు, పరికరాల లభ్యత, సిబ్బంది నియామకాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు, సిబ్బంది నియామకాలు, వసతులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఈ ప్రక్రియలో పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ సహకారంతో సమస్యలను పరిష్కరించనున్నామని తెలిపారు.

## ఆదర్శ పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్యా యత్నం

**జూపాడుబంగ్లా, నవంబర్ 5, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మిడియేట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న (సిఈసి) విద్యార్థిని బుధవారం పాఠశాలలో ఎలుకల మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన ఓ బాలిక మోడల్ స్కూల్లో రెండవ సంవత్సరం ఇంటర్మిడియేట్ చదువుతూ అక్కడి వసతి గృహంలో ఉంటుంది. అయితే ఆ బాలిక అదే తరగతికి చెందిన మరో బాలికతో కలిసి మంగళవారం సాయంత్రం పాఠశాల నుండి నేరుగా జూపాడుబంగ్లాలోని స్నేహితురాలు ఇంటికి వెళ్లింది. అదే రోజు సాయంత్రం 6 గంటలకు హాస్టల్‌లో వార్డెన్ కళ్యాణి బాలికల హాజరును పరిశీలిస్తుండగా లక్ష్మాపురం గ్రామానికి చెందిన ఇంటర్మిడియేట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బాలిక గైర్హాజరైనట్లు తెలుసుకున్న ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. దీంతో తల్లిదండ్రులు ఆ విద్యార్థినిని ఫోన్లో మందలించడంతో బుదవారం మధ్యాహ్నం బాతురూమ్‌లోకి వెళ్లి ఎలుకల మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. ఇది గమనించిన పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ చికిత్స నిమిత్తం నందికొట్కూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఇంటలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ మురళి, కానిస్టేబుల్ రాఘవేంద్రలు విద్యార్థిని ఆత్మహత్యా యత్నంపై వార్డెన్ కళ్యాణిని విచారించారు. అయితే పాఠశాలలోకి ఎలుకల మందు ఎలా వచ్చిందన్నది ప్రశ్నార్థకంగా మారింది.

# లోకేశ్‌ను కలిసిన డీసీఎంఎస్ చైర్మన్

**: ప్రస్తావనలోకి జిల్లా సమస్యలు**
**: సానుకూలంగా స్పందించిన లోకేశ్**
**: టిడిపి అధ్యక్షులు పల్లాను కూడా కలిసిన వై.ఎన్.ఆర్**
**: పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని వినతి**

**డోన్, నవంబర్ 4, ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు వై. నాగేశ్వరరావు యాదవ్ మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని డీసీఎంఎస్ సమస్యలు, బీసీ సంఘాల బలోపేతం, రైతులకు రుణ సదుపాయాలు, చేర్చుకోని సహకార సంఘాల సమస్యలు వంటి అనేక అంశాలు చర్చకు వచ్చాయి.లోకేశ్ ఈ విషయాలపై సానుకూలంగా స్పందిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పార్టీ శ్రేణులు ప్రజలతో సన్నిహితంగా మమేకమై, గ్రామస్థాయిలో పార్టీ బలం పెంచే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు.అదేవిధంగా వై. నాగేశ్వరరావు యాదవ్ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావును కూడా కలిశారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకలాపాల వేగవంతం, బీసీ వర్గాల భాగస్వామ్యం, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలపై చర్చ జరిగింది. యాదవ్ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, డీసీఎంఎస్ సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. నారా లోకేశ్ మరియు పల్లా శ్రీనివాస్ రావు సూచనల మేరకు జిల్లా స్థాయిలో కార్యకర్తలతో సమీక్షా సమావేశాలు నిర్వహిం చచి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక పాత్రను పోషించి పార్టీని కర్నూలు జిల్లాలో బలమైన శక్తిగా తయారు



చేయడంలో తన వంతు పాత్రను నిర్వర్తిస్తానని నాగేశ్వర రావు ఈసందర్భంగా ప్రభాతవార్త కు తెలిపారు.

## శ్రీశైలంలో కార్తీకపౌర్ణమికీ పటిష్ట బందోబస్తు

శ్రీశైలం ప్రాజెక్టు, నవంబర్ 5, ప్రభాతవా ర్తశ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పి ఎన్. యుగంధర్ బాబు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.స్వామి వారిని దర్శనం నిమిత్తం వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు, అసౌకర్యం కలగకుండా పరిశీలించారు.జిల్లా ఎస్పీ సునీల్ శరన్ ఆదేశాలమేరకు భద్రత ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ శ్రీశైలంలో జరుగు జ్వాలాతోరణం కార్యక్రమం భద్రత ఏర్పాట్లు పరిశీలించడం జరిగిందన్నారు. అంతేకాక భక్తులు వెళ్ళే క్యూ లైన్ లు,పార్కింగ్ ప్రదేశాలు,దేవాలయ పరిసరప్రాంతాలు, కమాండ్ కంట్రోల్ రూమ్ పరిశీలించడం జరిగిందన్నారు. ముఖ్యమైన కూడళ్ళలో సిబ్బందిని ఏర్పాటు చెయ్యడంతో పాటు సూచికలు (సైన్ బోర్డ్స్ ) ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. భద్రత ఏర్పాట్లు పరిశీలించి సంబందిత అధికారులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో



అడిషనల్ ఎస్పీ తో పాటు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ , వన్ టౌన్ సిఐ ప్రసాదరావు పాల్గొన్నారు.

## మంచి పర్యాటక ప్రాంతం విజయవనం..

**: కార్తీక వనసమారాధనలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**
**: ఆట, పాటలతో ఉల్లాసంగా గడిపిన అధికారులు**





**కర్నూలు, నవంబర్ 5, ప్రభాతవార్త :**
కర్నూలు నగర శివార్లలోని వెంకన్న బావి సమీపంలోని విజయవనం (పుల్లయ్య పార్క్) ప్రకృతి సౌందర్యం కలిగిన పర్యాటక ప్రాంతమని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. బుధవారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వన మహోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ డా. ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కార్తీక మాసంలో వనసమారాధన ఆచరించడం పర్యావరణ పరిరక్షణకు, ఆధ్యాత్మిక వికాసానికి దోహదపడుతుందని తెలిపారు. పచ్చదనం పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విజయవనం పార్కును పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. పర్యాటకులు ప్రకృతి సౌందర్యం కలిగిన విజయవనాన్ని తప్పక సందర్శించాలని విజ్ఞప్తి చేశారు. తదనంతరం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ విజయవనంలో మొక్కలు నాటి, ఉసిరి చెట్టు వద్ద పూజాదికాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆట, పాటలతో అధికారులు ఉల్లాసంగా గడిపారు. మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్, షటిల్, క్యారమ్, బెలూన్ పిక్ వంటి ఆటల్లో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మరియు అధికారులు పాల్గొన్నారు. టగ్ ఆఫ్ వార్,



షటిల్ ఆటల్లో జాయింట్ కలెక్టర్ టీమ్ గెలుపొందింది. షటిల్ గేమ్‌లో జాయింట్ కలెక్టర్, మ్యూజికల్ చైర్స్‌లో సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, బెలూన్ పిక్ గేమ్‌లో అగ్నిమాపక శాఖ అధికారి అనురాధ విజేతలుగా నిలిచారు. విజేతలకు కలెక్టర్ తులసి బ్యాగ్‌లను బహుమతులుగా అందజేశారు. కార్యక్రమంలో ఫారెస్ట్ కన్సర్వేటర్ బి.వి. కృష్ణమూర్తి, డి.ఆర్.ఓ. సి. వెంకట నారాయణమ్మ, అటవీ శాఖ అధికారి శ్యామల, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్అండ్‌బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, హౌసింగ్ పిడి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేట్ , ఆర్టీసి ట్రావెలింగ్ బస్సుల్లో ముమ్మర తనిఖీలు ..

**: వాహనాల తనిఖీలు , భద్రతా ప్రమాణాల పర్యవేక్షణ. : కర్నూలు జిల్లా ఎస్పీ**

**కర్నూలు నవంబర్ 05 ప్రభాతవార్త ప్రతినిధి :**
ఇటీవల బస్సు ప్రమాద ఘటన నేపథ్యంలో ప్రైవేట్ , ఆర్టీసి ట్రావెలింగ్ బస్సులలో ముఖ్యంగా రాత్రి పూట తిరిగే బస్సులలో సరైన భద్రతా చర్యలు మరియు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం తెలిపారు. ఇటీవల జరిగిన బస్సు దుర్ఘటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ గారు పోలీసు అధికారులను అప్రమత్తంగా ఉండాలని తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీలు చేస్తున్నారు. ప్రయాణికుల రక్షణ మరియు భద్రతా ప్రమాణాలను పరిశీలించి, అవి సక్రమంగా ఉన్నాయో లేదో నిర్ధారించడానికి విస్తృత తనిఖీలు చేపట్టారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవర్‌ల లైసెన్సులు, బస్సుల్లోని భద్రతా ప్రమాణాలను పరిశీలించారు.ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేసి భద్రతా ప్రమాణాలు పాటించాలని వారిని హెచ్చరించి పంపిస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా భద్రతా ప్రమాణాలు పాటించని ప్రవేట్ ట్రావెల్స్ బస్సుల యాజామాన్యాల పై చర్యలు తీసుకోనున్నామని పోలీసు అధికారులు హెచ్చరించారు. పోలీసులు ఫేష్ వాష్ అండ్ గో " కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు ఫేష్ వాష్ అండ్ గో కార్యక్రమం చేపట్టారు. హైదరాబాద్ బెంగుళూరు, హైదరాబాద్ - చైన్నై ల నేషనల్ హైవే - 40, నేషనల్ హైవే - 44 ల లో ఉన్న పుల్లూరు టోల్గేట్, అమకతాడు టోల్గేట్, నన్నూరు టోల్గేట్ లలో లారీలు, బస్సులు, కార్లు, మినీ వ్యాన్లు, లగేజీ బొలేరోలను పోలీసులు ఆపి ఆ డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి




పంపిస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని డ్రైవర్లకు గుర్తు చేస్తున్నారు. వాహనాలను డ్రైవర్లు అతి వేగంతో నడపకుండా, నిద్ర మత్తులోకి జారకుండా పూర్తీగా తేరుకుంటే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చనే జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో జిల్లాలో పోలీసులు ప్రధానంగా హైవేలపై ఈకార్యక్రమం నిర్వహిస్తున్నారు.

## వేడుకగా సామూహిక వడిబియ్యం...

**: సుమారు 4 వేల మంది మహిళలకు సామూహిక వడిబియ్యం**

**నంద్యాల నవంబర్ 05 ప్రభాతవార్త ప్రతినిధి :**
నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం నిర్వహించిన సామూహిక వడిబియ్యం వేడుకగా జరిగింది.ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల పుల్లయ్య స్వామి, నారాయణస్వామి, వీరస్వామి, కార్యనిర్వాహణాధికారి రామక్రిష్ణ ఆధ్వర్యంలో పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్సై నరేంద్రనాథ్ రెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో సంతానలేని మహిళలకు సామూహిక వడి బియ్యం కార్యక్రమము పండుగలా



నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుండి యేగాక ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు, వచ్చిన భక్తులందరూ శ్రీవల్లి సహిత సుబ్రహ్మణ్యం స్వామివార్లను దర్శించుకుని అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం కళ్యాణ మంటపము నందు సంతాన లక్ష్మి పూజ నిర్వహించి సంతానము లేక హాజరైన సుమారు 4 వేలు మందికి చీర, సారెతో ఉచితంగా ఇవ్వబడిన బియ్యము పోసి సంతాన లక్ష్మి పూజ చేయించి వేదమంత్రములతో ఆశీర్వదించారు. అనంతరం హాజరైన భక్తులందరికీ అన్న ప్రసాదము వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, శివరామిరెడ్డి, సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, ఎన్సిసి విద్యార్థులు, వివిధ సేవకులు, గ్రామ ప్రజలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకడబూరులో రాష్ట్రస్థాయి పొట్టేళ్ల పందెం పోటీలు ..!

**: కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న**

**పెద్దకడబూరు నవంబర్ 5 ప్రభాతవార్త :**



కురవల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాసు జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన పెద్దకడబూరులో ఈనెల 8వ తేదీన కురువ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పొట్టేల పందెం పోటీలు నిర్వహిస్తున్నట్లు కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న బుధవారం విలేకరులకు తెలిపారు సందర్బంగా ఆయన మాట్లాడుతూ పొట్టేళ్ల పందెం పోటీలో పాల్గొనే వాళ్లు ఈనెల 7వ తేదీ లోపు 500 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు ఈ పందెం పోటీల్లో నల్ల పొట్టేల్లు, తెల్ల పొట్టేల్లు పాల్గొనవచ్చు అన్నారు పోటీల్లో గెలుపొందిన విజేతకు 20,000 రూపాయలు నగదును మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి అందించడం జరుగుతుందని అలాగే రెండో స్థానంలో నిలిచిన వారికి 10,000 నగదును టిడిపి టౌన్ అధ్యక్షులు మల్లికార్జున ఇవ్వడం జరుగుతుందని అలాగే మూడు స్థానంలో నిలిచిన వారికి 5,000 రూపాయలు నగదును గ్రామ మాజీ ఉప సర్పంచ్ గూడు భాష అందజేయడం జరుగుతుందన్నారు పూర్తి వివరాలకు ఆర్గనైజర్లు విక్రమ్ రవి రామాంజనేయులు రాజు గిరిబాబు కింది నెంబర్లకు9390632545,7993597043 సంప్రదించాలని ఆయన తెలిపారు

## పత్తి రైతుల రాష్ట్ర సమ్మేళనం జయప్రదం చేయండి

**: కరపత్రాలను విడుదల చేసిన రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు**



**కర్నూలు నవంబర్ 05 ప్రభాతవార్త ప్రతినిధి:**
ఈనెల 18 19 తేదీల్లో ఆదోనిలో జరుగు పత్తి రైతుల రాష్ట్ర సమ్మేళనంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని దంభోళం శ్రీనివాస రావు పిలుపునిచ్చారు బుధవారం కర్నూల్ నగరంలోని సిపిఐ కార్యాలయంలో పత్తి రైతుల రాష్ట్ర సమ్మేళనం కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా దంబళం శ్రీనివాసరావు మాట్లాడుతూ తుఫాను కారణంగా అధిక వర్షాలతో పత్తి రైతులు పంటను కోల్పోయి దిక్కు తోచిన స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు కత్తి రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వివరించడం దుర్మార్గమన్నారు ఈ కార్యక్రమంలో డిహెచ్ ఎస్ కర్నూలు జిల్లా కార్యదర్శి సి మహేష్ కల్లూరు మండల సెక్రెటరీ బి రాముడు దొడ్డి పాడు భాష పెద్దటేకూరు పుల్లన్న ప్రజానాట్యమండలి మండలి డప్పు మాణిక్యం నాగలక్ష్మి మొదలవారి పాల్గొన్నారు

## వసతి గృహాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి

**కర్నూలు నవంబర్ 05 ప్రభాతవార్త ప్రతినిధి**
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచనల మేరకు కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ఈ రోజు అనగా 05112025 న శ్రీరామ నగర్ నందు గల వేదాస్ పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి అక్కడి వసతి సౌకర్యాలు,ఆహారం, పరిశుభ్రతను పరిశీలించారు. ఒక రూమ్ లో సీలింగ్ పెచ్చులు ఉడి పోవడాన్ని చూసి వసతి గృహ నిర్వాహకురాలు తో ఆ రూమ్ లో ఎవరిని పండుకోవడానికి అనుమతించకుండా చూడాలని కోరారు తొందరగా సీలింగ్ రిపేర్ చేయించాలని సూచించారు. వేదాస్ వసతి గృహ నిర్వాహకురాలు ఈ వసతి గృహాన్ని నడపటానికి గవర్నమెంట్ నుండి నిధులు రావడం లేదని తెలిపారు వారే సొంతంగా స్వచ్ఛంద సంస్థల నుండి విరాళాలు సేకరించి నిరాశ్రయులకు ఆహారాన్ని వసతి సదుపాయాలు అందిస్తున్నామని తాముంటున్న బిల్డింగ్ కూడా రెంటెడ్ బిల్డింగ్ అని రెంట్ కట్టడానికి కూడా నిధులు మంజూరు చేయడం లేదని తెలిపారు. ఈ విషయాలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వారికి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వసతి గృహ నిర్వహణ మెరుగుపరుచుకోవాలని నిరాశ్రయులకు కావాల్సిన నీరు, ఆహారం, పరుపులు, మరుగుదొడ్లు లాంటి కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత మీదేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయ వాది రాంపుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

